# వెలుగు వైపునకు త్రిప్పుట

మంచిది. [ఒక సహోదరుడు చెప్పుచున్నాడు, "ఇది మీ మైక్రోఫోన్" అని.—సంపా.] ఇదే ముఖ్యమైనదా? ధన్యవాదాలండి. ["ఇది లైవ్ మైక్రోఫోన్."] అవునండి. సరే మంచిది. అవి అక్కడ తిరిగి పరావర్తనం అవటం నేను చూస్తున్నాను. స్నేహితులారా, ఉదయవేళ శుభోదయము. వెనుక అక్కడ మంచిగా వినగలుగుచున్నారా? [సభ "అవును" అని చెప్పినది.] అది దానిని ఆపినది. ధన్యవాదములు.

2 ప్రశంసావహమైన సాక్ష్యములు వినిన తరువాత, ఈ వేదిక యొద్దకు ఇక్కడకు వచ్చుట, నిజముగా ఈ ఉదయం ధన్యకరమైన వ్యక్తినౌతున్నాను; వారు ఏమి చెప్పారో, దానికి మరి కొద్దిగా పెట్టుటకు ప్రయత్నించండి, ఈ ఉదయం మనం ఆనందించుటకు ఆశీర్వాదం తెచ్చుటకై నాకు ధన్యకరమౌతుంది. వారిలో కొందరు చాలా...

3 [ఈ ధ్వని ప్రసారణ పరికరం పునర్ ధ్వని ఇస్తున్నది. ఒక సహోదరుడు చెప్పుచున్నాడు, "మేము దానిని మధ్యలో పెట్టి సరి చేయబోతున్నాము, బ్రెన్హాం సోదరుడా," అని.—సంపా.] సరేనండి. అది బాగుందా?

4 ఇక్కడున్న వారిలో కొందరితో, వారెలా మాట్లాడియుండిరో...సరే, ఇక్కడున్న ప్రతియొక్కరు నిజంగా తేజోవంతమైన ప్రశస్తమైన సాక్ష్యమును కలిగియున్నారు. ప్రభువు కొరకైన ఆ మంచి సాక్ష్యములు ఎంత శ్లాఘించదగినవి.

ఇపుడు మనము వాక్యమును సమీపించనైయున్నాము.

5 ఈ వారము, జనములు నా మాటలు వినుటకు రెండు మూడు గంటలు కూర్చోకూడదని నా హృదయములో నేను తీర్మానించుకున్నాను. స్నేహితులారా, అదెందుకో, నేను మీకు చెప్తాను. నేను విద్యలేని పామరుడను, ప్రేరేపణ వలన మాత్రమే నేను మాట్లాడతాను. విద్య కలిగిన ఒక మనుష్యుడు అతడు ప్రేరేపించబడతాడు కూడా; అయితే, అతడు మాట్లాడుచున్నది అతని యొక్క పాండిత్యము వలన అతడు వివరించగలుగుతాడు, అతడు దేనిని గూర్చి మాట్లాడుచున్నాడో ప్రజలు ఎరుగునట్లు మాటలు గీయగలుగుతాడు. విద్య లేకుండా, ప్రకృతి యొక్క సూచనలు తీసుకొని, నాకున్న ప్రేరేపణ చేత వివరిస్తాను. జనులు దానిని విపులంగా అర్థం చేసుకొనుటకు, కొన్నిసార్లు ఎంతో కఠినమవుతుంది. అదే పద్ధతిలో, అదే విధముగా బైబిల్ లో దేవుడు చేసినది నేను కనుగొనేవరకు దాన్ని గూర్చి నేను చాలా ఆందోళన చెందుట మనం కనుగొనుచున్నాము.

6 మనము గమనిద్దాం, బాప్తిస్మమిచ్చు యోహాను వలె, అతని యొక్క విద్యను గూర్చిన ఎటువంటి వివరణ మనకు లేదు, తరువాత, అరణ్యములో నుండి అతను వచ్చిన తరువాత, అతని సభలో ఆనాటి సంఘముతో అతడు మాట్లాడుట ప్రారంభించాడు. అతడది ఎలా ఉచ్ఛరణ చేశాడో మనం గమనిద్దాం. అతడన్నాడు, "సర్ప సంతానమా." చూశారా, అది అతడు వినియోగించినది, అడవి మరియు

ప్రకృతి; మరో మాటల్లో, నిలకడలేని, తొందర చేయుచున్న మరియు మోసం చేయుచున్న. మరొకరు మరోమాటను తీసుకురాగలడు, "మోసగాడు" అని చెప్తాడు లేదా అది తెలియజేయుటకు ఇంకో మాటలను అతడు వాడును. అయితే యోహాను "సర్పము" అను మాట వాడెను. అతడు మాట్లాడినదేదో అందరూ అర్థం చేసుకున్నారని నేను తలస్తున్నాను.

7 కాబట్టి, అతడు చెప్పాడు, "'మేము దీనికి సంబంధించినవారము మరియు మేము దానికి సంబంధించినవారము' అని మీలో మీరు తలంచవద్దు, ఎందుకనగా దేవుడు, ఇక్కడున్న ఈ రాళ్ల వలన చేయ సమర్థుడు" అని మీకు చెప్తున్నాను. చూశారా, చూశారా, ఏదో మరో గొప్పవారి వలన కాదు. "ఈ రాళ్ల వలన, దేవుడు చేయ సమర్థుడు." ప్రకృతిలో అతడు దానిని వ్యక్తపరచాడు.

8 ఇంకా, "గొడ్డలి చెట్టు వేరున పెట్టబడియున్నది." ఒక విద్యావంతుడైన మంచి సహోదరుడు, అదే ప్రేరేపణతో "ఆయన నిర్మూలము చేయును" అని చెప్పవచ్చు. అతడు చెప్పాడు, "గొడ్డలి చెట్టువేరున పెట్టబడియున్నది." అది దానిని ఏలాగైనా నిర్మూలము చేస్తుంది, గమనించారా, అది ఆలాగని అతనికి తెలుసు. అతడు ఆలాగు ఆ వివరణ ఇచ్చియున్నాడు, ఎందుకనగా బహుశా ఎటువంటి విద్య అతనికి లేదు.

ఒక క్షణం మనం తలలు వంచుకుందాం.

9 ప్రార్థన కొరకైన విన్నపాలు నా యొద్దనున్నవి. అదే నా పరిచర్య, రోగుల కొరకు ప్రార్థన చేయుట. ఇక్కడ నా యొద్ద కొన్ని విన్నపాలున్నవి, చాలా ప్రాముఖ్యమైనవి. ఇక్కడ చాలా యున్నవని నాకు తెలుసు. ఈ ఉదయం, కొన్ని జ్ఞాపకం చేసికోవాలనియున్నట్లయితే? సరే, దేవుని వైపు మీ చేతులు పైకెత్తినట్లయితే, "నేను..." అని చెప్తూ, మనం ప్రార్థిస్తున్నపుడు మీ విన్నపాలు పట్టుకోండి.

10 పరలోకపు మా తండ్రీ, ఈ విన్నపాన్ని అడుగుట, నీ పరిశుద్ధమైన బిడ్డయగు, ప్రభువైన యేసు నామము ద్వారా నీ పరిశుద్ధతను మేము సమీపిస్తున్నాము, వారి యొక్క విన్నపాలు వ్రాసిన ప్రతియొక్కరివి, నా చేతిలో ఇక్కడ నేనుంచుకొనియున్నాను. ప్రత్యేకించి, ఆ ప్రమాదంలో నలిగిపోయిన ఈ సహోదరుని అందమైన యౌవ్వన కుమార్తె. ప్రభువా, ఆ బిడ్డ కొరకై నేను ప్రార్థిస్తున్నాను. మిగతా విన్నపాల కొరకు నేను ప్రార్థిస్తున్నాను. ఇపుడు, మాకెవరైతే రహస్యంగా యున్నారో, చేయి పైకెత్తినది మాత్రము ఒక్కరే ఒక్కరు; అయితే, నీవైతే అనంతుడగు దేవుడవు, ప్రతి యొక్క ఉద్దేశ్యము, మా అందరి విన్నపములు నీవు ఎరిగినవాడవు. నీవు జవాబు దయచేయుమని మేము ప్రార్థిస్తున్నాము. ఎందుకనగా నీవు వాగ్దానము చేసితివి, మేమది నమ్ముతున్నాము.

11 ప్రభువా, మేము నీకై కనిపెట్టుకొనియుండగా, మేము చదవనైయున్న కొద్ది మాటలను నీవు తీసుకొని, మాకవి ప్రేరేపణ చేయుమని మేమడుగుచున్నాము. మా ఒక్కొక్కరి యొద్దకు పరిశుద్ధాత్మ వచ్చి, వాక్యము యొక్క భావమును మాకు బయలుపరచును గాక. ఏలయనగా యేసు నామములో మేమిది అడుగుచున్నాము. ఆమేన్.

12 [మైక్రోఫోన్ గురించి, ఒక సహోదరుడు అడుగుతున్నాడు, “బ్రెన్‌హాం సహోదరుడా, మేము దీనిని పరీక్షించి మరియు పని చేస్తాదేమోనని చూడవచ్చా?”—సంపా.] అవునండి, సహోదరుడా, నీకు నీవు సహాయం చేసుకో. అది బాగుంది. నేనిప్పుడు ప్రక్కకు తిరుగుచుండగా...

13 అలవాటుగా నా యొక్క లేఖనాలు, మొదలైనవి, నోట్సు వివరణ లేకుండానే నేను జ్ఞాపకముంచుకోగలిగితిని, అయితే, నేను ఇరువదియైదు దాటిపోతిని గనుక, అది అంతమంచిగా పనిచేయదు. వాటిని వ్రాసికొనుట వలన నేను జ్ఞాపకముంచుకోగలను. మనము వెళ్ళుచున్నాము...

14 అది బాగున్నదా? అది మీరు బాగా వినగలుగుచున్నారా? లేదు. వెనుక, వారు తలలూపుచున్నారు. బహుశా...[“నీవు దానికి ఎదురుగా నిలబడవలెను” అని ఒక సహోదరుడు చెప్పుచున్నాడు.—సంపా.] ఒకవేళ నిలబడాలి...[“దానికి ఎదురుగా.”] సరే. ఇది ఎలాగుంటుంది, అది మీరు వినగలుగుచున్నారా? అది ఎలాయున్నది, బాగున్నదా? బాగున్నది. అది మంచిది.

15 యెషయా 42:1-7 మరియు మత్తయి 4:15-16 కూడా, వాటివైపు మీ గమనమును ఆహ్వానించాలని ఆశిస్తున్నాను.

> *ఇదిగో నేను ఆదుకొను నా సేవకుడు నేను ఏర్పరచుకొనినవాడు నా ప్రాణమునకు ప్రియుడు అతనియందు నా ఆత్మను ఉంచియున్నాను అతడు అన్యజనులకు న్యాయము కనుపరచును.*
>
> *అతడు కేకలు వేయడు అరువడు తన కంఠస్వరము వీధిలో వినబడనియ్యడు*
>
> *నలిగిన రెల్లును అతడు విరువడు మకమకలాడుచున్న జనుపనార వత్తిని ఆర్పడు అతడు సత్యము ననుసరించి న్యాయము కనుపరచును.*
>
> *భూలోకమున న్యాయము స్థాపించు వరకు అతడు మందగిలడు నలుగుడుపడడు ద్వీపములు అతని బోధ కొరకు కనిపెట్టును.*
>
> *ఆకాశములను సృజించి వాటిని విశాలపరచి భూమిని అందులో పుట్టిన సమస్తమును పరచి దానిమీదనున్న జనులకు ప్రాణమును దానిలో నడచువారికి జీవాత్మను ఇచ్చుచున్న దేవుడైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.*
>
> *గ్రుడ్డివారి కన్నులు తెరచుటకును బంధింపబడినవారిని చెరసాలలో నుండి వెలుపలికి తెచ్చుటకును చీకటిలో నివసించువారిని బందీ గృహములో నుండి వెలుపలికి తెచ్చుటకును*
>
> *యెహోవానగు నేనే నీతి విషయములలో నిన్ను పిలిచి నీ చేయి పట్టుకొనియున్నాను నిన్ను కాపాడి ప్రజల కొరకు నిబంధన గాను అన్యజనులకు వెలుగుగాను నిన్ను నియమించియున్నాను.*

16 ఇపుడు పరిశుద్ధ మత్తయి 4 లో 12 వ వచనముతో ప్రారంభము, ఇది మనము చదువుదాము.

> *యోహాను చెరపట్టబడెనని యేసు విని గలిలయకు తిరిగి వెళ్లి;*

*...నజరేతు విడిచి జెబూలూను నఫ్తాలి యను దేశముల ప్రాంతములలో సముద్రతీరమందలి కపెర్నహూమునకు వచ్చి కాపురముండెను:*

*జెబూలూను దేశమును, నఫ్తాలి దేశమును, యొర్దానుకు ఆవలనున్న సముద్రతీరమున అన్యజనులు నివసించు గలిలయయు;*

*చీకటిలో కూర్చుండియున్న ప్రజలును గొప్ప వెలుగు చూచిరి. మరణ ప్రదేశములోను మరణచ్ఛాయలోను కూర్చుండియున్న వారికి వెలుగు ఉదయించెను.*

*అని ప్రవక్తయైన యెషయా ద్వారా పలుకబడినది నెరవేరునట్లు,*

*అప్పటి నుండి యేసు పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడని చెప్పుచు ప్రకటింప మొదలుపెట్టెను.*

17 ప్రభువు, ఆయన వాక్యమును ఆశీర్వదించును! ఈ ఉదయం నా యొక్క పాఠ్యాంశము: *వెలుగు వైపునకు త్రిప్పుట.* ఎంత త్వరగా చేయగలనో అంత త్వరగా, అది సుమారు 45 నిముషాలు పడుతుంది, తద్వారా, ఈ తదుపరి నియామకమునకు మీరుండునట్లుగా చేయుదును.

18 Mr. Mc Anally మీకు తెలుసా? అతడు ప్రస్తుతం ఉన్నాడనుకుంటాను. అతని యొక్క బండిని బయట నేను చూశాను. కొంతకాలం క్రితం, ఇక్కడ ఆరిజోనాకు వేటకు వెళ్ళినపుడు, నా మొదటి యాత్రలలో మేము కూర్చున్నాము. మేము, ఈ మూఢ విశ్వాసాలు, పిశాచాల నమ్మకం గల పర్వతం దగ్గర అక్కడ కూర్చున్నాము. చాలాకాలం క్రిందట దానిని గూర్చి విన్నాను, మూఢభక్తిని గూర్చి, అనేకములైన పురాతన కథలు నేను విన్నాను. మొట్టమొదట, దానికై ఎదురు చూడడం నాకు జ్ఞప్తియున్నది; అది క్రితం ముందు దినము, ఒక పెద్ద పిశాచి నీడ నాకు తూర్పున వ్రేలాడియున్నది, అది పిశాచి మూఢనమ్మకం. దానికి దగ్గరగా, వారు ఎలా వెళ్ళరు, అని ఇండియా వారిని గూర్చి నేను విన్నాను, ఏ విధముగా వారు భయపడతారు అది విన్నాను, స్పానిష్ దేశస్థులు వారు బంగారం వెదకుటకై వెళ్ళినపుడు వారిని ఏ విధముగా బాధగా చూశారో నేను విన్నాను. అందులో దురాత్మలు నివాసం యుండేవని వారు చెప్పారు. అదంతా నా యొక్క జిజ్ఞాసను రేకెత్తించినది. అయితే మొదటగా పిశాచిని చూచుటకు, నా దగ్గర కేవలం క్షణమాత్రం ప్రకాశించే లాంతరు మాత్రమే యున్నది.

19 తరువాత అంతవరకు నేను గమనించాను, కొద్దిసేపు తరువాత, అంధకారముపైన సూర్యుని యొక్క ప్రతాపము కదలుటకు మొదలిడినది. అది ఆలాగైన తరువాత అది వెలుగు నుండి చీకటిని వేరుచేసినది, మరియు చీకటిని వెనుకకు త్రోసివేసినది. చివరకు, అది ఆమె ఉన్నత స్థానానికి ఎక్కినది, పర్వత శిఖరానికి చేరినది, అది ఏలాగున్నదో ఆలాగు భూతాన్ని చూపించాను. అది కాంతులు విరజిమ్మి అది చూపించినది. సూర్యుడు తన బలముతో దానిపైన ప్రకాశించగనే నేను కలిగియున్న మూఢనమ్మకమంతా, అన్ని పిశాచిలు, భయాలు పారిపోయినవి.

20 ప్రకృతిసంబంధమైన వెలుతురులలో, ఈ భూమి మీద అన్ని వెలుతురులకు సూర్యుడు రాజైయున్నాడు. మనకెటువంటి కల్పితమైన వెలుతురు యుండినను,

ఎంతగా ఘనమైన విద్యుత్తు కిరణాలను మనం పుట్టించినను; సూర్యడు ప్రకాశిస్తే, మిగతావన్నీ కాంతివిహీనమౌతవి.

21 అటువంటిదే, దేవుని వాక్యమునకు సంబంధించినది. దేవుని యొక్క వాక్యము ఉదయించినపుడు, సమస్తమైన మూఢనమ్మకాలు, సంఘశాఖల మూఢభక్తులు తదితరమైనవి చెదరిపోతవి, అదేమైయున్నదో ఖచ్చితంగా చూపిస్తుంది. దేవుడు ఆదియందు, "వెలుగు కలుగునుగాకని" పలికాడు. వెలుగు మాత్రమే వచ్చినది, నిజమైన వెలుగు వచ్చినది, రాజ వెలుగువచ్చినది, దేవుని వాక్యము వలన వచ్చినది. ఆదియందు దేవుడు చీకటి నుండి వెలుగును వేరుచేశాడు. మరియు దేవుని వాక్యము, ప్రత్యక్షపరచబడినది, చీకటి నుండి వెలుగు ఎల్లవేళలా వేరుచేయబడినది.

22 జనులు *దానితో, దీనితో* లేక *మరోదానితో* లేస్తారు; నమ్మకాలు పుట్టగలవు, కమ్యూనిజం, ఫాజిజం మరియు ఇతర ఇజంలు (నమ్మకాలు) పుట్టగలవు; మూఢనమ్మకాలు, మతాచారాలు, అవేమైనప్పటికీ, అవి పుట్టుకురావచ్చును. అయితే బైబిల్ యొక్క రాజ వెలుగు లేచివచ్చినపుడు, మిగతా మూఢనమ్మకాలు మొదలైనవన్నీ---అయితే, గమనించండి, అది అక్కడయున్నదని మనకు తెలుసు, అయితే, అది రుజువు చేయబడువరకు, దాని యొక్క వెలుగును నిరూపించుకొనువరకు; ఆలాటపుడు, దానికి వ్యతిరేకంగా వాదించుటకు మనకు హక్కులేదు, ఎందుకనగా ఇతరమైన వెలుతురులను అది మూసివేస్తుంది. యేసు చెప్పియున్నాడు, "ప్రతి మనుష్యుని మాట అబద్ధమైయుండునుగాక, నాదే సత్యము." మనుష్యులందరి మాటలపైన ఆయన మాట ఆధిక్యత కలిగినది, అన్నిటి మీద, ఏదైనప్పటికి. ఆయన వాక్యమే వెలుగు.

23 ఆదియందు, అది దట్టమైన చీకటిగాను, కళావిహీనంగాను, అంధకారంతోను నున్నదని మనకు తెలుసు, ప్రపంచం చుట్టు తిరుగుతున్నపుడు, ఆయనకు వెలుగు కావలెనని దేవుడు ఎరిగియున్నపుడు---ఆయన యొక్క విత్తనం ఎప్పుడో భూమిలో యుండెను, ఎందుకనగా ఆయనే అక్కడ నాటియుండెను. ఆ విత్తనము మొలకెత్తుటకు, ఆ విత్తనం బ్రతుకుటకు, ఆయనకు వెలుగు కావలసియుండెను, ఎందుకంటే అక్కడ విత్తనం ముందుగానే యుండెను.

24 ఆ విధముగనే అది ప్రతీ యుగములోను యుండును, ప్రతీ యుగములో, ప్రతీ కాలంలో ఏమి జరుగునో దేవుడు మనకు ముందుగా తెలియజెప్పెను. ఆయనకు అవసరమైన ఒకేఒకటి ఆ లేఖనములపైన ఆ కాలమునకు దానిని జీవింపజేయు దేవుని వెలుగు యొక్క ప్రత్యక్షత. వెలుగు వాక్యమును చేరునంతకాలము అదిచేయును. వాక్యము మొలకెత్తినట్లయితే, ఆ దినమునకు అది వాగ్దానమైతే అది దానిని బ్రతికించును.

25 నీవు ఒకసారి గోధుమను నాటగలవు, లేక జొన్నను మరొకసారి విత్తగలవు. కొన్ని మిగతా వాటికంటే ఆలస్యంగా వచ్చును, కారణం అది ఋతువును బట్టి ఆధారపడియుండును.

26 దేవుని వాక్యము ఋతువులో వచ్చును, ధర్మశాస్త్రము మరియు కృప, మొదలైనవి, యుగములలో గుండా మనం వెళ్ళునపుడు (అవి వచ్చును).

ప్రతి యొక్కసారి, ప్రసరించబడు వెలుగు ప్రత్యక్షత వలన, విత్తనంలోయున్న, జీవమునుబట్టి అది వెలిగించబడుతుంది.

27 దేవుని వాక్యము వలన, సూర్యుడు ఈ దినమున ప్రకాశించును, ఎందుకనగా, మనం ఆనందించుచున్న సాక్ష్యాత్తు సూర్యుడే, దేవుని వాక్య ప్రత్యక్షతల వలన యైయున్నది. మనము బయట చూచుచున్న, సాక్ష్యాత్తు ఈ సూర్యునికాంతియే దేవుని వాక్యము వలన కలిగినది, "వెలుగు కలుగునుగాక" అని ఆయన చెప్పినపుడు.

28 "వెలుగు కలుగునుగాక" అని ఆయన చెప్పినపుడు, అక్కడ వెలుగు లేకపోతే? ఆలాగైతే అది దేవుడు పలికినది కాదు. "అది అక్కడయుండునుగాక" అని ఆయన చెప్పితే, అది అక్కడయుంటుంది. కాబట్టి, ఇప్పుడు మనము ఆనందించుచున్న సూర్యుడు, ఆదికాండంలో దేవుడు పలికిన దేవుని వాక్యము యొక్క ప్రత్యక్షతయని మనం కనుగొనుచున్నాము.

29 దినము యొక్క దేవుని వెలుగు, ఆయన కుమారుడైయున్నాడని మనం గ్రహించుచున్నాము. ఒకటి s-u-n, (సూర్యుడు); ఇది S-o-n. S-o-n (కుమారుడు) బైబిలుయైయున్నాడు. "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద యుండెను, వాక్యము దేవుడైయుండెను." హెబ్రీ 13:8, "ఆయన నిన్న, నేడు యుగయుగములు ఒక్కటేరీతిగా ఉన్నాడు." అది ఎల్లవేళలా, దేవుని యొక్క వాక్యమైయున్నది. అది నోవహులో క్రీస్తు; అది మోషేలో క్రీస్తు. అది దావీదులో క్రీస్తు, తృణీకరించబడిన రాజు, అక్కడ 800 సంవత్సరాల తరువాత పట్టణము వైపు చూచి; దావీదు వలె క్రీస్తు తృణీకరించబడిన రాజై, క్రీస్తు అక్కడ కూర్చొని పట్టణమును చూచి ఏడ్చెను. అదెల్లప్పుడు క్రీస్తు యొక్క ఆత్మ. యేసుక్రీస్తు ద్వారా, దేవుని ఆత్మ, సంపూర్ణముగా, దేవుని వాక్యము వలన ప్రత్యక్షపరచబడెను.

30 వెలుగు ఆవల ఎటువంటి జీవముండదు. వెలుగు ఉత్పత్తి చేస్తుంది; వెలుగు జీవమును ఉత్పత్తి చేయును. వెలుగునకు ఆవల ఎటువంటి జీవము——జీవము లేదు, ప్రకృతి సంబంధమైనది, ఆత్మ సంబంధమైనది లేదు. ఉండవలసియున్నది.

31 దేవుని యొక్క వాక్యము ద్వారానే వెలుగు వచ్చును. దేవుని యొక్క వాక్యము ప్రత్యక్షమైనపుడు అది వెలుగౌతుంది. దేవుడు అన్ని విత్తనాలు నాటినట్లుగానే అది ఇక్కడ పడియున్న విత్తనము.

32 ఎటువంటి వెలుతురు (వెలుగు) ఇక్కడ లేకముందు; ఏలాటి జీవము ఇక్కడ లేకముందు లేక ఏదీ లేకముందు మన యొక్క శరీరములు ఇక్కడ భూమిపైనన్నువి; Calcium (క్షారము), Potash (బూడిద ఉప్పు-క్షారము), Petroleum (ఇంధనం), Cosmic Light (బాహ్య వెలుతురు) అదేమైనను, భూమిని దేవుడు సృష్టి చేసినపుడు, అవి ఇక్కడయున్నవి. అది వెలుగులోనికి తెచ్చుటకు ఆయన పలుకబడిన వాక్యమే, అది తీసుకొనెను, వృక్షశాస్త్రమునకు లేక చెట్ల ప్రాణమునకు, లేదా ఉన్న జీవము ఏదైనప్పటికి, వాటికి చేసినట్లుగా.

33 ఆయన యొక్క వెలుగు లేకుండా ఏదీ జీవించదు, ప్రకృతి సంబంధమైనది లేక ఆత్మ సంబంధమైనది ఏదైనా జీవించదు, ఆయన వాక్యమే వెలుగు మరియు జీవమైయున్నది.

34 అయితే, ఆయన, ఆయన వెలుగును పంపి, అది ప్రజలకు తెలియజేసినపుడు, అప్పుడు అది తృణీకరించబడెను, ఆలాగైతే అదేంటి? అదే ఈ ఉదయవేళ మనం మాట్లాడగోరుచున్నది: ఈ వెలుగును తృణీకరించుట, వాటి ద్వారా అది పంపించబడగా, అప్పుడేలాగు తిరస్కరించబడెనో ఆలాగే. "ఇదిగో నా సేవకుడు, ఆయన యందు నేను ఆనందించుచున్నాను." ఆయన అన్యజనులకు వెలుగైయున్నాడు. ఆయన లోకమునకు వెలుగైయున్నాడు. ఆయన లోకము యొక్క వెలుగైయుండెను, అయితే ఆయన తిరస్కరించబడెను. అదే విషాదకరమైన విషయం.

35 దేవుడు, ఆయన వెలుగును ప్రత్యక్షపరచుననునది ప్రతియొక్కసారి దానిస్థితిని అది నిర్ధారించెను, లోకము ఆ వెలుగును తిరస్కరించెను. ఎందుకని? అది సాక్ష్యాత్తు బైబిల్‌లో వ్రాయబడియున్నది. ప్రతికాలంలో, ప్రతికాలం కొరకు దేవుడు ఆయన వాక్యమును ఎంతో రాయించియున్నాడు. ఆ వాక్యమును ప్రత్యక్షపరచుటకు, ఆయన ఎప్పుడు కూడా ఒకరిని పంపును.

36 యేసు, ఆయన మెస్సీయాగా వచ్చునని 4000 సంవత్సరాల వరకు ప్రవచించబడెను. ఆయన వచ్చినపుడు, మెస్సీయా యొక్క ప్రతి వాగ్దానమును ఆయన రుజువుచేసెను. అయితే, లోకములోని ప్రజలు, సంఘములు, మొదలైనవారందరు, ఆయనను గూర్చి ఏమీ ఎరుగరు, కారణం, ఇది ఎరుగకుండా కొన్ని విషయాలు వారిని నిలుపుచేసినవి. ఇప్పుడు ఒక——ఒక మనిషి…

37 మనం ప్రకృతి సంబంధమైన భాగమును తీసుకుందాము. ఇక్కడ జన్మించిన ఒక మనుష్యుడు దేవుడు తన కొరకై ఏది సృజించెనో, ఆ సూర్యుని యొక్క వెలుగులో నడుచుటకు, మొదటి విషయమేదో తెలుసా? కళ్ళు మూసుకొని, గడపలోకి పరుగెత్తుతాడు, తలుపు మూసుకుంటాడు, తెరలాగుతాడు, సూర్యుడు ప్రకాశించుచున్నాడని గుర్తించుటకు తిరస్కరిస్తాడు. మంచి తరుణాలను తిరస్కరిస్తాడు. వెచ్చనైన కిరణాలను, వాటి యొక్క జీవమిచ్చు వనరులను ఉపేక్షిస్తాడు అతడు. అతడు ఎక్కడకు వెళ్ళవలెనో, అతడు ఎక్కడ నుండి వచ్చెనో అవి చూడగలుగుటకు విరజిమ్మిన వెలుగును అతడు తృణీకరిస్తాడు. అది అతడు ఉపేక్షిస్తాడు. తెరలు అడ్డంగా లాగి లేక వసారాలోకి పరుగెత్తికొనిపోయి, ప్రతియొక్క చోట వెలుతురు నిలుపుచేసి, సూర్యుడు ప్రకాశించుటకు తిరస్కరిస్తే? ఆ వ్యక్తిలో మానసికమైనది యొకటి లోటుయున్నది. ఎవరికైనా అది తెలుసు. ఆ వ్యక్తిలో ఒక తప్పున్నదని, ఒక ప్రకృతి సంబంధమైన మనస్సు చెప్పగలదు, ఒకటి అతనికి జరిగినది. అతని తర్కవితర్కములు అతడు పోగొట్టుకున్నాడు.

38 మనం జీవిస్తున్న ఘడియలో ఆ విధముగానేయున్నది, ఒక మనిషి ఒక విధమైన క్షమాపణతో తన్ను తాను కప్పుకొంటున్నాడు, నిజంగా సువార్త వెలుగును, ఈ దినమున అది ప్రకాశించుటను గుర్తించుటకు కప్పుకుంటున్నాడు. ఒక వ్యక్తి దానిని ఆ విధముగా బాహాటంగా తిరస్కరించి, ఒక దానిలోనికి వెళ్ళిపోయి, అడ్డంగా గుడ్డను లాక్కుంటే, "అది నేను నమ్మను" అని చెప్తే, ఆ వ్యక్తిలో ఒక పొరపాటు యుంటున్నది. దానిని చేరుకొనుటకు మరో మార్గములేదు. ఒక పొరపాటున్నది. అతనికొకటి జరిగినది. ఆ దినమున అదెక్కువగా యుండుట మనం చూచుచున్నాము.

39 ఇపుడు, యేసు ఆత్మ ప్రేరేపితమైన ప్రవక్తలందరి' సాక్ష్యములై యుండెను. ఆయన కాలంలో, ఆయన కాలానికై ప్రవచించబడిన అన్ని ప్రవచనాలు వెలుగులోకి వచ్చినవి. ఆయనను గూర్చి ప్రవచింపబడిన, బైబిల్‌లోనున్న వాక్యము యొక్క ప్రతి క్రొవ్వొత్తిని ఆయన వెలిగించాడు. “కన్యక గర్భవతియై.” ఆమెకు ఆలాగే జరిగినది. అవునా. “ఆలోచనకర్త, సమాధానకర్తయగు అధిపతి, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి అని ఆయనకు పేరుపెట్టబడెను.” ఆయన అదేయైయుండెను. “గ్రుడ్డివారి కన్నులు చూచును.” వారు చూచారు. ఆయనను గూర్చి ప్రవచించబడిన ప్రతీది, ఆయన భూమి మీదికి వచ్చినపుడు జరిగినది.

40 ఎందుకని జనులు అది చూడలేకపోయారు? ఇపుడు మనకది వింతగా అగుపిస్తుంది, ఎందుకనగా మనము తిరిగి వెనుక దర్శనపు అద్దంలో చూచుచున్నాము. అయితే మీకెవరికైనా తెలుసా? ఆ విధముగా వెనుకకు చూస్తూ నీవున్నట్లయితే, నీవు పగిలిపోతావు. మనముందున్నది మనం చూద్దాం.

41 అదే వారు చేయుచుండినది. అది, వారు చేయుటకు కారణమేదనగా, ఎందుకనగా వారు మరియొక వెలుగు యొక్క తళుకులో (లేక) ఆడంబరమైన ప్రకాశతలో వారు జీవించిరి. మరియొక దినపు ఆడంబర ప్రకాశతలో వారు జీవించిరి.

42 స్నేహితులారా, అది ఈనాటి ప్రపంచములోనున్న సంగతియని నేను నమ్ముచున్నాను, ఎందుకనగా మరొక దినపు వెలుగు ప్రకాశత ఆడంబరపు తళుకులో మనము జీవించుటకు ప్రయత్నం చేయుచున్నాము. ఆడంబరపు ప్రకాశత అబద్ధపు వెలుగు, మోసపు వెలుగు.

43 రహదారిపైన ఎండమావివలే అదియుండును. మనం దారినవెళ్తూ ఎండమావిని చూస్తాము. అది సూర్యుని యొక్క తప్పుడు భావన లేదా భావితం. నీవు అక్కడకు వెళ్ళిన తరువాత, అది వస్తువును ఉత్పత్తిచేయదు గాని ఒక తప్పుడుదియౌతుంది. ఎందుకనగా నీవు సూర్యుని యొక్క ఆడంబర కాంతిలో నీవు నడవవు, ఎందుకంటే అదియొక ఎండమావి, ఎల్లప్పుడు అక్కడ ఏమీ యుండదని అది చూపిస్తుంది.

44 యేసుక్రీస్తు నిన్న, నేడు, యుగయుగములు ఒక్కటే రీతిగా లేడని ప్రజలు చెప్పుటకు ప్రయత్నిస్తే, వారు నిన్ను ఎండమావిలోకి నడిపించుచున్నారు. అంతే. అటువంటి ఒక సంఘములోనికి నీవు చేరినా, ఒక నులివెచ్చని మూఢ సిద్ధాంతంలోకి కలసిపోయినా, అటువంటి ఒక దానిలోకి అక్కడ ఏమీ యుండదు, లోకంలో ఉన్నదాని కంటే ఏమీయుండదు.

45 నేను నీకు చెప్తాను. ఉత్సాహపూర్వకమైన పరిశుద్ధాత్మ కిరణాలు నీపైకి తెచ్చి, క్రీస్తు యేసులో నిన్ను నూతన సృష్టిగాచేయు యేసుక్రీస్తు సువార్త వెలుగును తిరస్కరించవద్దు. మరొయొక యుగము యొక్క ఒక ఆడంబర ప్రకాశములో నడచుటకు ప్రయత్నం చేయవద్దు. మరియొక కాలములో ఆ ఆడంబర వెలుగు మంచిది కావచ్చునేమో, అది ఒకవేళ వారికి మంచిది కావచ్చును.

46 మన ప్రభువైన యేసు దినమున అది ఆలాగు రుజువు చేసినది. ఆ దినమునకు ఆయన లేఖన సంబంధమైన వెలుగైయుండెను. ఆయన వెలుగైయుండెను. ఆయన భూమిపైకి వచ్చి వాగ్దాన వాక్యమును ప్రత్యక్షపరచు వరకు ఆయన వెలుగు

కాదు. ఆయన అక్కడ ఈ విధముగా చెప్పాడు, మీకు తెలుసా? "యోహాను మండుచు వెలుగుచున్నట్లుండిన వెలుగైయుండెను, కొంతకాలము అతని వెలుగులో నడచుటకు మీరు ఆనందించిరి."

47 నిజం, యోహాను, అతని జన్మకు ముందుగా 712 సంవత్సరములకు పూర్వమే యెషయా చేత ప్రవచింపబడెను "అరణ్యములో కేకవేయు ఒకని శబ్దము అని." మరియు, ప్రవక్తలలో ఆఖరివాడైన మలాకీ, అతని రాకకు ముందు 400 సంవత్సరాలకు పూర్వము, 3 వ అధ్యాయం...మలాకీలో చెప్పియున్నాడు, "ఇదిగో మార్గమును సిద్ధపరచుటకు నా దూతను నాకు ముందుగా పంపెదను అని."

48 ఇక్కడ యోహాను భూమి మీద వ్రాయబడిన వాక్యము బ్రతుకునట్లుగా చేయుచున్నాడు. అరణ్యములో కేకవేయు ఒకని శబ్దము అతడు. ఇంకా మెస్సీయాకు ముందు మార్గమును సిద్ధపరచువాడైయున్నాడు. యేసు చెప్పాడు, "అతని వెలుగులో నడచుటకు మీరు ఆనందించితిరి, ఎందుకనగా అతడు వెలుగు, మండుచు ప్రకాశించుచున్న వెలుగు."

49 యోహాను, అతడన్నాడు, "నేను తగ్గవలసియున్నది, నా వెలుగు ఆగిపోవలసియున్నది, కారణం (ఎందుకని?) నన్ను గూర్చి ప్రవచనం చెప్పబడినట్లుగా నా సమయమునకు నేను పరిచర్య చేసితిని. ఆయన మాట వినుడి! ఆయనే. ఆయనను వెంబడించుడి." ఆ దినమున అది బ్రతికెను, దీనిని అది రుజువుచేసెను.

50 ఇపుడు, యూదులు, వారు నిజమైన వెలుగును ఆరాధించుచున్నారని వారనుకుంటున్నారు. వారు త్రోసిపుచ్చిన (లేక నెట్టివేసిన) ఇదే దేవుని వారు ఆరాధించుచున్నారని వారు తలంచుచున్నారు. వారు ఆరాధన చేయుచున్నారని అనుకొనుచున్న ఆయననే, వారే సిలువవేసియున్నారు. వారు ఆరాధన చేయుచున్నారనుకొను ఆ దేవునినే, ప్రజల యెద్ద ఆయనను హేళన చేయుచున్నారు, అదే దేవుని అపహాస్యము చేయుచున్నారు.

51 వెలుగును తెచ్చుటకై, నేనిది గౌరవ భయములతో చెప్పనా, ఎందుకనగా కొద్దిసేపటి క్రితమే మన సహోదరుడు చెప్పినట్లుగా, మనమనుకొనని దానికంటే ముందుగా మనము జీవిస్తున్నాము. ఈ దినాలలో ఒకానొక రోజు ఒకటి జరుగుతుంది, అది ఆలస్యమైపోయినది. ప్రజలు, వారేమి చేయుచున్నారో, అది ఎరుగకనే, మృగము యొక్క ముద్రను వారు స్వీకరిస్తారు. "గ్రుడ్డివారు గ్రుడ్డి వారిని నడిపించెదరు, వారందరు గుంటలో పడతారు," యేసు చెప్పాడు. మనం అనుకొనని దానికంటే ముందే మనం జీవించుచున్నాము. వారేమి చేయుచున్నారో ఎరుగకనే, అనేకమంది నమ్మకస్తులు, దాన్ని వెంబడించెదరు.

52 అయితే, సువార్త వెలుగు, ప్రకాశించుచున్న ఘడియలో అది యేసుక్రీస్తు పునరుత్థాన శక్తితోను, యేసుక్రీస్తు నిన్న, నేడు, యుగయుగాలు ఒక్కటే రీతిగా ఉన్నాడు అని ఆయనకు ఆయన ప్రత్యక్షత చేసుకొనుచున్న ఘడియ ఆసన్నమైనది. ఈ దినమునకు దానిని ఆయన పంచి ఇచ్చాడు. ఈ దినమునకు ఆయన వాగ్దానము చేసినది, ఈ దినముననే జరుగవలసియున్నవి. సంఘము దానిని అంగీకరించకపోతే, అబ్రాహామునకు దేవుడు ఈ రాళ్ళ వలన పిల్లలు

పుట్టించగలడు. ఆయన వర్తమానాలను ఆయన తీసుకెళ్ళును, ఎందుకంటే అన్నివేళల ఆయన ఆలాగే చేశాడు. అన్నివేళల, ఆయన ఆలాగుననే చేయును.

53 వెలుగులో నడచుచున్నామని అనుకునేవారు, పితరుల ఆచారములలో, మొదటి విషయమేంటో తెలుసా! ఒక వెలుగు ఆడంబర తళుకులో వారు నడచుచున్నారు, అదే వెలుగులో కాదు. వారు ఆరాధన చేయుచున్నారని చెప్పుకునే ఆ వెలుగునే వారు తృణీకరించుచున్నారు.

54 ఆయన కార్యములే ఆయన ఎవరైయున్నది అని పరిపూర్ణముగా రుజువు చేసినవి. యేసు, ఆయనకు ఆయనే చెప్పాడు, "లేఖనములు పరిశోధించుడి, ఏలయనగా వాటియందు నిత్యజీవము గలదని మీరు తలంచుచున్నారు, మరియు అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. నాలో పాపమున్నదని ఎవరు రుజువు చేయగలరు?" ఆయనే చెప్పాడు, "నేను ఏదైనా చెప్పి, లేక నేను చెప్పినది ఏదైనా పరలోకపు తండ్రి నా ద్వారా రుజువు చేయలేదని ఎవరు రుజువు చేయగలరు?" ఆయన ఆ ఘడియ యొక్క వెలుగు అని మీకు రుజువుచేసెను, ఎందుకనగా ఈ మెస్సీయా ఈ విధముగా యుండునని, అదంతా ప్రవచించబడెను, మరి అక్కడ జీవముగా వికసించెను, అయితే నిజమైన వాక్యము యొక్క వెలుగు నుండి వారి పారంపర్యాచారాలు వారిని వేరుచేసెను.

55 పరిసయ్యులు, సద్దూకయ్యులు, హేరోదీయులు, ఏదైనప్పటికీ అన్నికాలాలలో యున్నట్లుగానే నిజమైన వెలుగు చూడకుండునట్లు వారు లోకమునకెంతో అతుక్కుపోయారు. అది వారు కన్నులు బయటపెట్టినది. "తరువాత రోజు, అది *ఈలాగుండును*; రేపు అది *ఈలాగుండును*. *ఇందులో* మేము చేరుతాము. ఇది *అదే*. *అందులో* మేము చేరుతాము" అని తళుకు బెలుకులలో వారు నడుస్తారు. అదియొక తప్పుడు ఎండమావియని మనం చూస్తున్నాము.

56 మానవ హృదయానికి యేసుక్రీస్తు అప్పుడు (ఎల్లప్పుడు) ఏలాగుండెనో, ఈరోజు అంతే వాస్తవముగాయుండును. "ఇదిగో, కొంచెం కాలం తరువాత, లోకము ఇక ననెన్నడు చూడదు. Kosmos, 'లోకము యొక్క క్రమము' ఇక ననెన్నడు చూడదు. అయినను మీరు నన్ను చూతురు; ఏలయనగా నేను మీతోను, మీలోను యుగపర్యంతము యుందును. నేను చేయు కార్యములు మీరునూ చేతురు, వీటికంటే గొప్పవియు చేతురు, 'ఎందుకనగా నేను నా తండ్రియొద్దకు వెళ్ళుచున్నాను."

57 ఈనాటి ఘనమైన వాగ్దానము. లోకం ఎంత గ్రుడ్డిగాయుంటుందో, అంత గ్రుడ్డిగాయుంటుంది, అయితే, "మీరు నన్ను చూతురు," అను ఘనమైన వాగ్దానము అక్కడ యున్నది. అదే ఈ రోజు మనం పొందుకొనుటకు ప్రయత్నించునది. సంపూర్ణ సువార్త అనగా అర్థం, యేసుక్రీస్తు యొక్క పునరుత్థాన శక్తిని మరియు ఆయన వాగ్దానాల యొక్క సంపూర్ణతను వ్యక్తపరచుట; తద్వారా, పరిశుద్ధాత్మ ఈ సంగతులను రుజువుపరచి, దేవుడు వాగ్దానము చేసినది సరిగా చేయును, అది ఆయన చేయును. అవునండి.

58 దేవుని యొక్క వాక్యము వలన మరియు ఆయన చేయు కార్యముల ద్వారాను సమగ్రముగా రుజువు చేయును, అయితే వారిలో ఎవ్వరూ అది నమ్ముటకు

ఇష్టపడలేదు. ఆయన వెలుగును రుజువు చేయుట వాక్యమైయుండెను! వాక్యము దానిని చెప్పుచున్నది, "లేఖనములు పరిశోధించుడి."

59 అయితే, వారు నివసించుచున్న వారి ఆచారములు, మరియొక కాలపు తళుకు బెలుకులు! వారన్నారు, "మేము మోషేను నమ్ముచున్నాము; మేము నమ్మినది మోషేను. నీవు ఎక్కడ నుండి వచ్చితివో మాకు తెలియదు. నీ విద్యను నీవెక్కడ పొందావు? నీవు ఇదని ఏది రుజువుచేయగలదు?"

60 వారు బైబిల్ మాత్రమే చదివినట్లయితే, ఆయన ఎవరైయున్నది ఆయన కార్యములే రుజువు చేయును. వారు దానిని చదువుచున్నారు, అయితే దానిని వారు చూడలేకున్నారు. "నా కార్యములు నన్ను గుర్తింపజేయుచున్నవి."

61 ఒక మనుష్యుడు, అతని యోగ్యతలను బట్టి తెలియబడును, దేవుని వాక్యము చేత అతడు పంపబడితే, దేవుని వాక్యముతో పంపబడినట్లయితే, దేవుని వాక్య యోగ్యతలను బట్టి తెలియబడును. ప్రతీ కాలములో ఆలాగే! అది ఎల్లప్పుడు ఆలాగేయుండును.

62 నిన్నటి దినపు వెలుగు వలన మనం జీవించలేము. గతదినపు వెలుగు చరిత్రయౌతుంది. దాన్ని గూర్చి మనకేమీ తెలియదు. నిన్న ప్రకాశించిన సూర్యుని ప్రకాశము వలన ఈ దినమున నీకు వేడి తగలదు. అదే ఈరోజు సంఘాల పరిస్థితి. అదే ప్రజల సంగతి, నిన్న ఏమి జరిగినదో దాని ద్వారా ప్రజలు జీవించ ప్రయత్నిస్తారు. నీకు పూతపూసిన అగ్నివలన వేడికలుగదు. నిజంగా కలుగదు, అందులో వేడియుండదు. నిన్నటి సూర్యునిలో వేడి ఏమీయుండదు.

63 ప్రకృతి సంబంధంగా కోత వృద్ధి చెందుటకై, గింజ ముదురుటకై (పరిపక్వత చెందుటకై) సూర్యరశ్మి భూమిపైకి పంపబడుతుంది. ప్రతిదినము క్రొత్త సూర్యుడిని తీసుకొనివస్తుంది. ఈ దినము ప్రకాశిస్తున్న సూర్యుడు, కెనడాలో గోధుమను పైకి తెస్తున్నాడు. అదే సూర్యుడు, అంతకంటే సూర్యుడు కాకపోతే (అంతటి కానట్లయితే), ఈ జూలై, ఆగష్టు లలో గింజను అది పరిపక్వత చెందనివ్వదు. అదెంతో బలమైనదిగా, శక్తివంతమైనదిగా యుండవలసియున్నది, విత్తనము తీసుకొనివచ్చుటకై ప్రతిదినము అది ఎదుగుతుంది, ముదురుతుంది.

64 గింజ, అది పరిపక్వత చెందుట మొదలు పెట్టగానే, విత్తనము పుట్టుకొస్తుంది, అది విత్తనముతో ఆలాగే నిలబడినట్లయితే, అది విత్తనాన్నే కడుతుంది. ప్రతిరోజు, దాని చుట్టునున్న పొట్టు కొంత క్షారము, అందులోకి మరేది పోయినప్పటికి, సూర్యుడు అధికమైన కొలది, గింజ కట్టుకుంటుంది.

65 అయితే ఆగష్టులో ప్రకాశించే సూర్యుని తీసుకో, ఈ దినముననున్న గోధుమపై దానిని పెట్టు, దానినది చంపుతుంది. ఖచ్చితం, నీవు దానిని చేయలేవు. అది తప్పక తన ఋతువులో రావలసియున్నది. ఆ విధముగానే దేవుని గోధుమ మరియు విత్తనము పరిపక్వత ఋతువులోనే జరుగుతుంది, దాని యొక్క ఋతువులోనే. అయితే, ఈరోజు యుండిన సూర్యుని వలన లేక ఈరోజు కాచే సూర్యకాంతి వలన గోధుమ చచ్చిపోతుంది, విత్తనం చనిపోతుంది. దాని యొక్క ముందున్న కోతపంట ముదురుతుంది. గింజ వెలుతురు వలన పరిపక్వత చెందవలసియున్నది.

66 అయితే ఈ రోజు విషయమేదనగా, సంఘపు గింజ పరిపక్వత చెందుటకు ఇష్టపడదు. అది వెనుక Moody కాలంలో Sankey, ఫిన్నె, నాక్స్, కాల్విన్ కాలంలో నిలబడుటకు ఇష్టపడుతుంది. వారు మంచిదే, వారు కాలం యొక్క వెలుగైయుండిరి.

67 ఇదైతే మరొక ఘడియ. ఇది మరియొక దినము. ఇది సువార్త యొక్క పురోగాభివృద్ధి; అది దాని యొక్క పరిపక్వతకు వచ్చుచున్నది. కాబట్టి మనము లూథర్ ఏమని చెప్పాడో అందులో యుండలేము, వెస్లీ చెప్పినదానిలో లేక మిగతావారు చెప్పిన దానిలో యుండలేము. ఈ దినమునకు ముందుగా చెప్పబడిన వెలుగులో మనముంటున్నాము. మనము ఏడవ సంఘ కాలములో యుంటున్నాము, మూడవ, నాలుగవ సంఘ కాలములలో కాదు. గింజ అది తీసుకొనుటకు స్థితి కలిగియుండాలి. అది ఆలాగుకాకపోతే, అది పడిపోతుంది, దాని అర్థం ఏమీ లేదు అని. గింజ వెలుతురుతో వెళ్ళినట్లయితే, వెలుగులోనే పరిపక్వత చెందుతుంది.

68 కాబట్టి, సంఘము ప్రతికాలము యొక్క రొట్టెను తీసుకొని రావలసియున్నది, యేసు ఆజ్ఞ ఇచ్చినట్లుగా, “దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలనను మనుష్యుడు జీవించును.”

69 మనకు అవసరమైన రొట్టె బైబిల్ గ్రంథమునందున్నది. అది దేవుని ప్రణాళిక యొక్క సంపూర్ణమైన ప్రత్యక్షత. అది యేసుక్రీస్తు యొక్క సంపూర్ణమైన ప్రత్యక్షత. మనము దానికి ఏదియు కలపకూడదు, దానినుండి ఏదియు తీసివేయకూడదు; ఎవరు ఆలాచేసినను, అతని పేరు జీవగ్రంథములో నుండి తీసివేయబడును. దీనికి మనమెవరము మూఢ విశ్వాసం కలుపనవసరం లేదు. అది ఏలాగుండవలెనో ఆలాగే అది వ్రాయబడినది. దానికి మనమేది కలుపము, అందులో నుండి ఏదీ తీసివేయము, అది ఉన్న రీతిగానే బోధిస్తాము, మరియు దేవుడు దానిని రుజువు చేయును. ఆయన వాగ్దానం చేసిన ప్రతి వాగ్దానము, అది ఉన్నట్లుగానే ఆయన రుజువు చేయును. మనము అందులో నుండి తీసివేయకూడదు, దానికి కలుపకూడదు. అది ఉన్నట్లుగానే వదలివేయుము.

70 అయితే, మీరు చూచితిరా, ఈరోజు, అక్కడ ఆ దినమున ప్రజలుయుండుట మనము చూచుచున్నాము, తిరిగి ఆడంబరమైన తళుకు బెలుకులతో ఉండుటకై ప్రయత్నించుట. ఏ విధముగా గోధుమ లేక గోధుమ పంట పరిపక్వత చెందునో ఆ విధముగా సంఘము పరిపక్వత చెందవలసియున్నది, “మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు జీవించునది, అయితే దేవుని వాక్యము వలన, జీవపు రొట్టె వలన జీవించును.” వాక్యములోని కొంత భాగము చేతకాదు; ప్రతి కాలములోను, దేవుని యొక్క ప్రతిమాట వలన బ్రతుకును! కేవలం ఆలాగే యుండిపోయి ఎల్లప్పుడు చిక్కుడు గింజలు, ఉర్లగడ్డలు మాత్రమే తినుచూ యుండవద్దు. దానితో మరికొన్ని తినవలసియున్నది, ఆయన ప్రజల ముందు పెట్టబడిన, దేవుని ఘనమైన భోజనపు విందు నిండు పద్ధతిలోకి మనము వెళ్ళుచున్నపుడు, అది పరిశుద్ధాత్మ యొక్క శక్తి, దాన్ని గూర్చి ఆనందించుట, అనుగ్రహించబడిన బలము, శక్తియందు ఆనందించుట. “నేను చేయు కార్యములు మీరు చేయుదురు. ఎందుకనగా నేను జీవించుచున్నాను గనుక మీరు జీవించుదురు.” ఆయన సంఘమునకు, యేసు

చేసిన వాగ్దానములు, ప్రజలు ఇంకా గతించిపోయిన మరియొక కాలంలోకి ప్రజలు తిరిగిపోవుట మనము చూచుచున్నాము.

71 లూథర్ కాలం, అది ఘనమైన కాలము. అతడు కథోలిక్ సంఘము యొక్క తప్పిదాన్ని చూచెను, అతడు సంసర్గమును చూచెను. అది, ఆ యౌవ్వన పూజారి, అది తప్పు అని అతడు చూచెను, "అది అక్షరార్థమైన క్రీస్తు యొక్క శరీరము కాదు," అది వారు దీవించిన రొట్టె ముక్క. "ద్రాక్షారసము శబ్దార్థ ప్రకారము రక్తము కాదు" అని అతడు చూశాడు, అయితే అది రక్తమునకు పోలిక. కాబట్టి విషయాన్ని ఎదిరించాడు, ఎందుకనగా ఆ ఘడియ యొక్క సమయము వచ్చెను. ఎంతమంది పూజారులు వారికున్నా అనవసరం, ఎంతమంది వారికున్నా అనవసరం, వెలుగును ప్రకాశింపజేయుటకు దేవునికొక మనుష్యుడున్నాడు. ఆమేన్. "నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించును," దానినతడు అంగీకరించెను, అతడు లూథరన్ కాలపు వెలుగు ప్రకాశింప జేయును. అది అయిన తరువాత, అది దాని కాలమును విడచెను.

72 సంఘము, దాని పాపమును వదులుకొని, పవిత్రపరచబడవలసిన మరొక సమయం వచ్చెను. వెనువెంట జాన్ వెస్లీ వచ్చెను, అతడు ఆంగ్లికన్ సంఘానికి సంబంధించిన వాడు, ఇంగ్లాండు దేశములో నుండి వచ్చిన చిన్న ఆంగ్లికన్ మనిషి, అయితే అతడు సువార్తలో వెలుగు చూచెను. అది రానైయున్నటువంటి ఫిలదెల్ఫియా సంఘ కాలము యొక్క ఘడియ. అతడలా చేసినపుడు, కృపలోని రెండవ కార్యమును అతడు బోధించెను, యేసుక్రీస్తు రక్తము వలన శుద్ధీకరణను గూర్చి. దాని యొక్క వెలుగులో ఏదీ నిలబడలేకపోయెను. అతడు, లూథర్ వలే, మూఢభక్తిగలవానిగా పరిగణించబడెను, అయితే మిగతావారందరిని ప్రతిఘటించెను, వెలుగు ప్రకాశించెను, ఎందుకనగా అది ఘడియ యొక్క వెలుగు. దేవుడు, జాన్ వెస్లీ అను మనుష్యుని కనుగొనెను, వెలుగు వైపునకు త్రిప్పగలిగిన ఒక మనిషిని దేవుడు కనుగొనెను.

ఆయన ఆ కాలమునకు వెలుగును త్రిప్పగలిగిన లూథర్ ను కనుగొనెను.

73 ఆ తరువాత తదుపరి పెంతెకొస్తు సహోదరులు వచ్చిరి. వరముల పునరుద్ధరణ, వరములు తిరిగి పొందుకొనుట (వారి కాలంలో వారు వచ్చిరి), భాషలు మాట్లాడుట, స్వస్థత వరములు మరియు విషయాలతో సంఘమునకు వారు వచ్చిరి. వారేమి చేయుదురని లేఖనము చెప్పెనో, ఖచ్చితంగా అదే చేసిరి, వారది చేసినపుడు, వారది రుజువు చేసిరి. అది ఖచ్చితంగా నిజం.

74 అయితే దాని నుండి మనం ముందుకు కదిలాము, మీకు తెలుసా? మనం పెండ్లికుమార్తె సమయమందు, ఎన్నిక సమయమందు, మనముందుమని వారు చెప్పిన (పెండ్లికుమార్తె) సమయమందు మనమున్నాము. "పసరు పురుగు తినివేసినదంతా," యోవేలు 2:28 లో చెప్పబడినది, "పసరుపురుగు విడచినదంతా, చీడపురుగులు తినివేసెను; చీడపురుగు విడిచినదంతా, మిడుతలు తినివేసెను."

75 బైబిల్ గ్రంథములోని, 7 ముద్రలు మీరు చదివినట్లయితే, ఆ సంస్థాపకములోని యొక్కొక్కటి; ఆ దిద్దుబాటు కర్త ఒక్కొక్కరు వెళ్ళిపోయి వాక్యమును ప్రకటించిరి, అయితే ఒకదానిని విడిచిపెట్టిరి. తరువాత

బిద్దుబాటుకర్తలు గతించిన తరువాత వారేమి చేశారు? వెలుగు ఆరిపోవటం ఆరంభించినది. మరొక వెలుగులో వారు నడచుటకు బదులు, దానిని వారు నిర్మాణాత్మకం చేసిరి. అది వారు నిర్మాణాత్మకం చేసిన తరువాత, “మేము ఈ వెలుగును నమ్ముచున్నాము. ఇదే వెలుగు! ఇది అదే.” వారేమి చేశారు? వెస్లీ నేరుగా వచ్చి, వారిని అక్కడ నుండి కదలించివేశాడు.

76 వెస్లీ ఏమి చేశాడు? అతని తరువాత అతని సహోదరుడు జాన్ ఛార్లెస్ వెనువెంట Asbury, వారందరు, వారి దినాలు గతించిన తరువాత, వారు పిలచుకున్న మెథడిస్ట్ సంఘముగా, వారది నిర్మాణాత్మకం చేశారు. వారేమి చేశారు? ముందున్న వెలుగు వారు తృణీకరించారు. “ఇదే వెలుగు, ఇది అదే” అని వారు చెప్పేశారు.

77 అటుతరువాత పెంతెకొస్తు వారు వచ్చారు, దేవుడు ఇంకా పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పంపునని చూపించారు. వారు తిరస్కరించిన ఆయన స్వస్థత శక్తిని ఆయన ఇంకా పంపును. వారేమి చేశారు? వాటికి దూరంగా వారు నడచివెళ్ళిపోయారు, ఎందుకనగా అది మరొక వెలుగు.

78 ఇప్పుడది ఏంటి? పెంతెకొస్తువారు నిర్మాణాత్మకం చేసిన దానికి మనం 60 సంవత్సరాలు దాటాము. “మేము ఇది, మేము అది,” మరి దేవుడు అందులో నుండి వెళ్ళిపోయాడు; దూరాన ఆ గుంపులో నుండి ఎన్నికచేయబడిన పెండ్లికుమార్తెను తెచ్చుకున్నాడు. అక్కడ ఇంకొక సంఘశాఖ ఉండదు. ఫిలదెల్ఫియా సంఘకాలము వెస్లీ. లవొదికయ సంఘకాలము పెంతెకొస్తు నిర్మాణాత్మకము, అవన్నీ నేరుగా మృగము యొక్క ముద్రలోకి వెడలిపోతవి. ఈ సహోదరుడు కొన్ని క్షణాల క్రితము చెప్తున్నట్లుగా అది బైబిల్. అది నిజం. అవునది వాస్తవం. వారందరూ సంస్థాపకములు, ఏలయనగా వారు ముందున్న వెలుగులో నడచుటకు నిరాకరించిరి. వారికి వారు నిర్మాణం చేసుకొని, “మేమిది నమ్ముచున్నాము” అని చెప్పుట. దేవుడు ఒకటి చేసినపుడు, లేఖనముతో అది పరీక్షించుకో.

79 పరిసయ్యులు అన్నారు, “మేమది కలిగియున్నాము అని.” సద్దూకయ్యులు అన్నారు, “మేమది కలిగియున్నాము అని.” అయితే దేవుడు అది కలిగియున్నాడు! దేవుడు తాళమును త్రిప్పి, వెలుగును చూపించాడు. అన్ని సమయాలలో ఏలాగో అలాగే అది తృణీకరించబడినది.

80 కథోలిక్ సంఘము లూథర్‌ను తృణీకరించినది. వెస్లీ లూథర్‌ను తృణీకరించాడు. ఇంకా పెంతెకొస్తు వారు వెస్లీ ని తృణీకరించారు.

81 ఈ దినాన, పరిశుద్ధాత్మ పెంతెకొస్తు వారిని తృణీకరించుచున్నది. మిగతావారివలే మీరు, నులివెచ్చగా, చల్లగా అయిపోతున్నారు. ప్రతియొక్కరు దానిని చూడగలరు. నేను మిమ్మును ప్రేమిస్తున్నాను. బైబిల్‌కు సమీపంగా యున్నారని మీరు, నాకు తెలుసు, అందువలన నేను మీతో యున్నాను. అయితే, వినండి, కళ్ళు తెరచి మనం జీవించుచున్న దినమును చూడుడి! తిరిగి తాళము త్రిప్పు సమయము ఇదే, మరియు వృక్షమును స్వీకరించుటకు వెలుగు వచ్చు సమయము ఇదే. బైబిల్ చెప్తుంది, మలాకీ 4 లో, “ఆయన పంపి, ప్రజలలోనున్న ఆరంభ విశ్వాసమును తిరిగి పునరుద్ధరణ చేయును.” ఆయనే అది వాగ్దానం చేశాడు. ఆయన ఎల్లప్పుడు అది చేశాడు. ఆయన వాక్యమును ఆయన పంపాడు,

ప్రవక్తలు వచ్చారు, ఎందుకనగా వాక్యము ప్రవక్తల యొద్దకు వచ్చెను, వారు వాక్యమును కలిగి, దానిని జీవము గల దానిగా చేశారు.

82 సంస్థాపకములు, కాలం యొక్క పరిస్థితులు, ప్రతీ కాలంలో వాటిని తలక్రిందులుగా చేసినవి, కాబట్టి ఈ దినమున వారు ఆలాగుననే చేయుదురు. దేవుడు ఆ దినమున ఏ విధముగా ఒక మనుష్యుని లేపెనో, ఈరోజు ఆయన అంత సమర్థుడు. ఒక సంస్థను ఆయన ఎన్నడూ లేపలేదు. ఏ చరిత్రకారుడినైనా అడుగు, చరిత్రను పరిశీలన చేయి; ఒక సంస్థ ఏర్పడినపుడు అది అక్కడనే చనిపోయినది, అది తిరిగి లేవలేదు. దేవుడు వ్యక్తులతో మాట్లాడును. అవును.

83 కడవరి దినములలో, మరలా దానిని చేయునని దేవుడు వాగ్దానము చేశాడు, అది ఆయన చేయును. దేవుడు ఏది వాగ్దానము చేసెనో, అది ఆయన చేయును, ఈ దినమున వాగ్దానము చేయబడిన లేఖనములను రుజువు చేయగల వెలుగు వైపునకు త్రిప్పును. యేసు చెప్పెను, "లోతు దినములు ఏలాగుండెనో, మనుష్యకుమారుని రాకడ ముందు ఆలాగుండును." నీవు చూపించు, వారేమి చేయుచున్నారో నీవు చూడు. ఆయన ఏమి చేసియున్నాడో యెహోవాను చూడు, మన తండ్రి ప్రతీదీ స్థానమందు క్రమములో యుంచెను.

84 అక్కడ లోకంలో లోతు ఉన్నాడు, అక్కడ సొదొమలో, పాపములో, నులివెచ్చని స్థితిలోను. అక్కడ వర్తమానికుడు అతనికి కూడా బోధే చేయుచున్నాడు.

85 అక్కడ ఏర్పరచబడిన, అబ్రాహాము గుంపు ఉన్నారు, బయటకు లాగబడి, వాగ్దానమును పొందియుండి, నిజముగా కుమారునికై ఎదురుచూచుచున్న ఒకరు అక్కడున్నాడు. లోతు కూడా కుమారునికై ఎదురుచూచుచున్నాడు, కానీ అబ్రాహాము అతనికై ఎదురుచూస్తున్నట్లుగా కాదు. ఏం జరిగినది? అది జరుగక ముందు, దేవుడు దిగివచ్చి, శరీరముతో ప్రత్యక్షపరచుకున్నాడు, ఆయన వాక్యమని తెలియపరచుకున్నాడు, ఎందుకనగా, "దేవుని వాక్యము రెండంచులు గల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగాయుండి, హృదయములోని ఆలోచనలను పరిశోధించును." యేసు చెప్పాడు, "మనుష్యకుమారుని రాకడయందును ఆలాగుండును అని." ఈ వాగ్దానాలు దైవికమైనవి, యేసుక్రీస్తు పెదవుల ద్వారా పలుకబడినవి. ఆకాశములు, భూమి రెండు విఫలమగును, అయితే అవి విఫలము కావు. దేవుడింకా అబ్రాహామునకు రాళ్ళ ద్వారా పిల్లలు పుట్టించగలడు. ఓ, అవును!

86 ఒక విధముగా ఇశ్రాయేలీయులు ఏలాగో, ఆ విధముగా, మనము, మన యాత్రలో ఉన్నాము. వీరి యొక్క ప్రయాణములో, ప్రతి దినము ఇశ్రాయేలీయులు క్రొత్త మన్నా తీసికొనవలసియుండెను, ఎందుకనగా క్రొత్త మన్నా పడినది కనుక. మనము లూథరు వెలుగులో జీవించకూడదు, వెస్లీ వెలుగులో జీవించకూడదు, లేక పెంతెకొస్తు వెలుగులో జీవించకూడదు. మనం మరియొక కాలంలో యున్నాము, క్రొత్త మన్నా.

87 మన్నాను వారు దాచిపెట్టగోరినపుడు ఏమి జరిగినది? అది కంపుకొట్టినది. అది వారిని చంపుతుంది. ఆ కారణం చేతనే, మనకు ఆత్మ సంబంధముగా చనిపోయిన వారు, క్రైస్తవులుగా పిలుచుకుంటున్న అనేకులున్నారు. వారు మరియొక దినపు తళుకు బెలుకు భుజించుచున్నారు. ఎప్పుడో ముగిసిపోయిన మన్నాను వారు భుజించిరి. గోధుమ మీద నుండి పొట్టు ఏలాగో ఆలాగు, అది గోధుమలోకి వెళ్ళిపోకపోతే, గోధుమ నుండి అది విడిపోతుంది. వెలుగు

తిరస్కరించబడినపుడు, ఇక చేయవలసినది యొకటి యుంటుంది, చీకటి వైపునకు మరలటమే. రాత్రియందలి ఏ భాగమైనా (జామైనా) వెలుగు చూచుటకు తిరస్కరించితే, తిరిగి చీకటిలోకి వెళ్ళిపోతుంది. కనుక అది ఆలాగే సువార్తలో కూడా, ప్రతి యొక్క కాలంలో ఆలాగేనని అది రుజువు చేయబడెను. మనము ఆ కాలంలో జీవించుచున్నాము.

88 నిన్నటి దినపు మన్నా ముఱిగిపోయినది. “40 సంవత్సరాల క్రితం నేను పలానా-పలానా చేసితిని,” అని ప్రజలు చెప్పుట నేను విన్నాను. అది నిజమే, అయితే ఈరోజు సంగతేంటి? అగ్ని పైన నున్న సంఘపు సంగతి ఏంటి? నిన్నటి దినమును గూర్చి మనం మాట్లాడుచున్నాము, ఈ దినపు సంఘము సంగతేంటి? ఈ దినపు వ్యక్తిగా నీ సంగతేంటి? ఎందుకనగా, నిన్నటి దినము ఈ రోజు పని చేయదు. నిన్నటిది సరియే.

89 జాన్ వర్తమానము ఏలాగో, అలాగే లూథర్ యొక్క వర్తమానము ఆ ఘడియకు వెలుగైయుండెను, అయితే ఒక గొప్ప వెలుగు ఉదయించెను. ఆలాగే లూథర్ గొప్ప వెలుగైయుండెను, అతనియందు మనము కొంత ఆనందించియుంటిమి, అయితే అతనిది మూయుటకు మరియొక వెలుగు ఒకటి వచ్చెను. అది ఏమి చేయగలిగెను; దానిలో కలిసిపోయెను, అది పరిపూర్ణమైన రొట్టె ముక్కలోకి వెళ్ళిపోయెను, పరిపూర్ణమైన దేవుని యొక్క మన్నాలోనికి వెళ్ళిపోయెను. అయితే వారేమి చేశారు? వారు నిర్మాణాత్మకం చేశారు. మనుష్యుడు అందులోనికి వెడలిపోయెను. దేవుని నడిపింపునకు బదులుగా, మనిష్యుని మరియు అతని యొక్క పద్ధతులను అందులోనికి తీసుకొనివచ్చారు, అంధత్వం దానికి సంభవించెను.

90 ఓ, ఈ దినాన పెండ్లికుమార్తె వృక్షము, అది నరకివేయబడుచున్నది. ఏ కొమ్మయైనను ఫలము ఫలించకపోతే నరికివేయబడుతుంది. యేసు ఆలాగని చెప్పాడు, పరిశుద్ధ యోహాను 15. ఇపుడేమి జరిగినది, అవి కత్తిరించి వేయబడటం మనం చూస్తున్నాము, నరికివేయబడుట చూచుచున్నాము.

91 జ్ఞప్తించుకో, చెట్టు యొక్క గుండె చెట్టు మధ్యలోయుంటుంది. చెట్టు ఎల్లప్పుడు పరిపక్వత చెందుతుంది, చెట్టు పండును పుట్టించు ఆఖరి స్థానము, దానియొక్క పై భాగము, ఎందుకనగా విత్తనము లోపలనున్న ప్రాణం యొక్క మధ్య నుండి వచ్చు తాజాదనము అదియౌతుంది.

92 అది యొక పెండ్లికుమార్తె వృక్షము. యేసు పెండ్లి కుమార్తె, ఆయనొక వృక్షమైయుండెను. ఆయనను వారు నరికివేశారు. ఆయన, ఏదెను తోటలోనున్న జీవ వృక్షమైయుండెను. వారు ఆయనను నరికి, ఆయనను రోమా చెట్టుపై వ్రేలాడదీసిరి, ఆయనను అపహాస్యము చేయుటకై. ఆయనేమి చేశాడు? మృతులలో నుండి దేవుడాయనను మూడవ దినమున లేపెను. మరి ఈ రోజు ఒక పెండ్లికుమార్తె వృక్షమున్నది; అది ఆరంభము నుండి, పెంతెకొస్తు దినము మొదలుకొని, అది ఆరంభమైనది.

93 ఆలయానికి సంబంధించిన ప్రజలైన మీరు వినండి! సంఘము ఏనాడు నైసియాలో, రోమ్‌లో ఆరంభంకాలేదు. అది సంఘము ఆరంభమైనది పెంతెకొస్తు దినమున యెరూషలేములో ఆరంభమైనది. ఆ తరువాత వారేమి

చేశారు? నిర్మాణాత్మకం చేయుటకు ప్రారంభించారు; దేవుడు కొమ్మలను కత్తిరించుచునేయున్నాడు. తరువాత వారు లూథరన్‌ను స్థాపకం చేశారు; కొమ్మలు నరకబడినవి. వెస్లీ; కొమ్మలను నరికాడు. పెంతెకొస్తు; కొమ్మలను నరికాడు. అది వచ్చువరకు...

94 అయితే, దేవుడు ఒక పెండ్లికుమార్తె వృక్షము కలిగియుండబోవుచున్నాడు! "గొంగళి పురుగు తిని విడిచినదంతా పసరు పురుగు తినెను, నేను మరలా ఇచ్చెదను," అని ప్రభువు సెలవిచ్చుచున్నాడు. పెంతెకొస్తు దినాన ఎటువంటిదో, అటువంటి ఆరంభ విశ్వాసము నొద్దకు మనలను తీసుకొని వచ్చునని మలాకీ 4 చెప్తుంది, "తండ్రుల యొక్క విశ్వాసము నొద్దకు" తీసుకొని వచ్చును. అది వచ్చునని మనము నమ్ముచున్నాము. దానికై ఇదే సమయమని నేను నమ్ముచున్నాను. కొమ్మలు వాడిపోయినవి ఎండిపోయినవి, చెట్టు నుండి వాటిని వారు తీసుకుంటారు, తద్వారా ఫలము చెట్టుపైన పుట్టుకొని వచ్చునట్లుగా. ఓ, మై!

95 ఈ కాంతులన్ని సరియే. ఈరోజు సంఘము ఆ వెలుగు, ఇంకా ఈ రోజు అదేమి పొందుకున్నదో అది. అది కోతకాలమును ముగించవలసియున్నది. గోధుమ, వెలుగుతో తప్పక పరిపక్వత చెందాలి, రెమ్మల నుండి గింజ వరకు ఎదగవలసియున్నది, విత్తనము నుండే. అది వెలుగుతో పరిపక్వత చెందుతుంది. మిగతా కాలాలలోని వెలుగు ఈ కాలం యొక్క వృత్తాంతమునకు సాక్షమౌతుంది. లూథర్, వెస్లీ వెలుగుకు సాక్ష్యమౌతాడు. వెస్లీ పెంతెకొస్తు వెలుగుకు సాక్ష్యమౌతాడు. అది ఒకే వెలుగు, వెలుగు ద్వారా పరిపక్వత చెందుట మాత్రమేయౌతుంది. ప్రజలు అది చూడగల్గితే ఎంత మంచిది!

96 కొంచెం కాలం క్రితం, మంచి కాగితాలు తయారుచేస్తున్న ఒక పేపర్ కంపెనీ చూచుటకు, ఇంగ్లాండు దేశపు రాణి (ఈ రాణి కాదు) వెళ్ళినది, అట్టి చిన్న శీర్షిక నేను చదువుచుంటిని. ఆమె కంపెనీ యొక్క అధ్యక్షుని వలన పర్యవేక్షణ చేయబడిన ఆమెను అతడు అందులోకి తీసుకొని వెళ్ళాడు. కాగితము ఏ విధముగా తయారుచేయుదురో ఆమె తెలుసుకొనగోరెను. అతడు ఆమెను తీసుకొని వెళ్ళి ముద్రణ యంత్రాలు మొదలైనవి ఆమెకు చూపించెను. ఆ దినములలో కాగితమును చింపిరి గుడ్డలచేత తయారు చేయుదురు. మనకది బాగా జ్ఞాపకమున్నది. కాబట్టి, అతడు ఒక గదిలోపలకు వెళ్ళాడు, తలుపు తెరిచాడు. అక్కడ కేవలం గోనె పట్టలు తప్ప మరేమిలేవు. రాణి, ఆశ్చర్యముతో "ఏంటి మురికివన్ని?" అని అడిగినది.

97 ఆ కంపెనీ అధ్యక్షుడు అన్నాడు, "అవి నిన్నటి దినపు దుస్తులు. చూడండి, అవి మురికైపోయినవి. వాటిని మేము పారవేయలేదు, అయితే రేపు అవి కాగితమౌతుంది."

ఆమె అన్నది, "నాకది అర్థం కాలేదు."

"ఇది రేపు నీవు అర్థం చేసుకుంటావు," అని అతడు చెప్పాడు.

98 కాబట్టి, వారు ఈ మురికి చింపిరి గుడ్డలను అచ్చు యంత్రం (ముద్రణా యంత్రం) ద్వారా పంపి, ఒక విధమైన శుద్ధపరచు పద్ధతి వలన పంపి, ఒక పద్ధతి ద్వారా; ఒక విధముగా అది వెళ్తుంది, అది బయటకు వచ్చినపుడు అది అందమైన కాగితపు ముక్క అవుతుంది. అధ్యక్షుడు అనుకున్నాడు, రాణి ఏనాడు

ఎరుగనటువంటి ఒకటి ఆమెకు చూపించాలనుకున్నాడు. అతడు దాని మీద ఆమె యొక్క ఆకారము పెట్టాడు, ఈ అందమైన కాగితంలోకి దాన్ని వత్తాడు. రాణి దాన్ని స్వీకరించినపుడు, నిన్నటి దినము ఏవైతే మురికి పేలికలైయున్నవో, వాటిపైన ఆమె స్వంత ఆకారమును ఆమె చూచినది, ఎందుకనగా ఒక విధమైన పద్ధతిలో ఆమె వెళ్ళినది కనుక.

99 ఓ, లూథర్, వెస్లీ మరియు మిగతా వారంతా, చూడగల్గియుంటె, నిన్నటి దినపు చెత్తంతా పరిశీలనా పద్ధతిని వినియోగపడుటయే అవి చూచియుంటే! నీతీకరణము నుండి శుద్ధీకరణ వరకు, పరిశుద్ధాత్మ బాప్తిస్మము వరకు, ఇప్పుడు క్రీస్తు రాకడ, ఆఖరు ఘడియ వరకు పరిశుద్ధాత్మ వెలుగును బయలుపరిచినది; అది ఆకృతిలో యుండవలసియున్నది, రాణి (ఆకారము) కాదు, అయితే తనకుతానే పోలికయైన పరలోక రాజు. సంఘము తక్కువ సంఖ్యలోకి సమీపించుచున్నపుడు, ఆయన కలిగియున్నటువంటి అదే విధమైన పరిచర్యయైయుంటుంది.

100 ఎవరైతే లూథర్ కాలంలో చనిపోయారో, పిరమిడ్ అడుగు భాగమున, వలే; పిరమిడ్ బోధ కాదు, ఒక ఉదాహరణ కొరకు.

101 మీరెవరైనా అక్కడున్నట్లయితే, ఆ పిరమిడ్ ఎంతో పరిపూర్ణముగాయున్నది. చివరకు, మంగలి కత్తి మొనను కూడా నీవు దూర్చలేవు. మనకు తెలిసినంత వరకు అందులో ఎటువంటి సున్నము గుచ్చియుండలేదు. దాని యొక్క శిల్పి ఎంతో గొప్పవాడు! ఇప్పుడు, వారు తలరాయిని పోగొట్టుకున్నారు. అదెక్కడున్నదో వారికి తెలియదు. ఇప్పుడు ఆ తలరాయి తిరిగి వచ్చినపుడు, అది మిగతా వాటివలె యుంటుంది, తెరవబడిన రాయితో అది కలసిపోతుంది. దానిపైన నీవు తలరాయిని పెట్టినట్లయితేనే, అది ఆ విధముగా యుండును.

102 యేసు తిరిగి వచ్చునపుడు, కడగబడి, ముడతా మచ్చలేని సంఘమును ఆయన కనుగొనును, ఆయనకున్న పరిచర్యలాటి పరిచర్య అది కల్గియుండును. అది తలరాయిని తిరిగి తీసుకొని వస్తుంది.

103 ఇక్కడున్న నా చేయి, ఛాయవలె. అది ఛాయ, నా చేయి పెద్దదైపోవు కొలది అది చీకటియైపోతుంది. ఇది, ఇక్కడ అభావార్థకమైనది, ఇక్కడ ఒక భావార్థకమైనది. ఒక అభావార్థకమైనది, ఒక భావార్థకమైనది, అది చిక్కనైపోతుంది; చీకటై, చీకటై, చీకటై, చివరకు అవి ఒకటై కలసిపోతవి, అభావార్థకమైనది భావార్థకమైనది ఒకటైపోతుంది.

104 సంఘము క్రీస్తు ఒకటైపోయినపుడు, కలసినపుడు ఒక పెండ్లికుమార్తెగా, ఆయనలోనున్న ఒకే ఆత్మ ఆమెపైనుండును; సంఘము నీతీకరణము, శుద్ధీకరణము, పరిశుద్ధాత్మ బాప్తిస్మము నుండి సంఘము వచ్చినపుడు (కడవరి దినాలలోనికి) ప్రభువు యొక్క రాకడకు ఆమె నునుపు చేయబడుతుంది.

105 ఓ, పెంతెకొస్తు సహోదరుడా, దానియందు కఠినమైన భాగంగా నీవుండవద్దు. వాక్యము చేత నానపెట్టబడు, ప్రకాశించు, దాని యొక్క ప్రతి అణువును నమ్ముము. ఈ దినమున మనము చూచుచున్నవి జరుగుచున్నట్లుగా, ఈ మూఢ విశ్వాసములోనికి వెళ్ళవద్దు. దానిని గూర్చి ఆతిశయపడవద్దు,

ఎందుకనగా తలరాయి వచ్చును, "అబ్బా, తండ్రీ" అని అరచుచు, త్వరలో "నా దేవా! నా దేవా!" అవును, నా నిండు హృదయంతో నేనది నమ్ముతున్నాను.

106 మీరది చూశారా? నా భావమేమిటో మీకర్థమైందా? నిన్నటి దినపు మురికి పేలికలను క్రీస్తు తీసుకుంటున్నాడు, లూథరన్‌లు, మెథడిస్టులు, ప్రెస్బిటేరియన్‌లు, మొదలైనవి తీసుకొని, ఒక పరిశోధన పద్ధతిలో ఆయన పెట్టుచున్నాడు. ఎటువంటి పరిశోధనా పద్ధతి అది? పరిశుద్ధాత్మ యొక్క పరిశోధనా పద్ధతియది; వారి యొద్ద ఏమున్నది, (ఇంకా కలిపి); సంఘము మరియు క్రీస్తు ఒకటిగా కలసిపోయినపుడు, తన స్వంత ప్రతిమను చేయుటకు ఆయన వత్తుతున్నాడు. దేవా, అది అనుగ్రహించుము! మీరది గ్రహించారని నేను నమ్ముతున్నాను. మీరది చూచినట్లయితే...

107 ఆ ఘనమైన వెస్లీ ఉజ్జీవము జరుగుతున్నపుడు, ఒక కథ నాకు జ్ఞాపకం వస్తుంది. వెస్లీ ఉజ్జీవంలో ఏం జరుగుతుందా అని అక్కడకు వెళ్ళి చూచుటకు అక్కడకు వెళ్ళాలని దేశములోని కొందరు గొప్ప వారు అనుకున్నారు. తెలుసుకొనుటకై వారు అక్కడకు వెళ్ళినపుడు, అది ఏలాటి భవనంలో ఏర్పాటు చేశారో వారు చూచుటకు. వారు వెస్లీని చేరినప్పటికీ, వారక్కడ చుట్టూ చూశారు, ఆ భవనం ఎక్కడా అని అడుగుట మొదలుపెట్టారు. ఆనందంగా యుండి, అక్కడొక మూలన నిలబడియున్న ఒక చిన్న అధికారిని వారు చూశారు, చిన్న టామి టోపి పెట్టుకొని, అతని చేతి కర్రను అటు ఇటు ఊపుతున్నాడు. కనుక వీరందరు అతని యొద్దకు వెళ్ళిపోయి, "అయ్యా, ఏ భవనములో వెస్లీ ఉజ్జీవం ఏర్పాటు చేశారో నాకు చెప్పగలరా?" అని అడిగారు.

108 అతడు చెప్పాడు, "అవునండి, అది నేనే! అది నేనే! అని." ఎందుకని? అతడు వెస్లీ యొక్క వెలుగు, ఆనందమును క్రుమ్మరిస్తున్నాడు, వెస్లీ ఉజ్జీవం అతని లోపలయున్నది.

109 కాబట్టి, ఈ దినమున పెంతెకొస్తు సంఘము ఈలాగు అడుగవలసియున్నది, "నిన్న, నేడు, యుగయుగములు ఒక్కటే రీతిగా ఉన్న, యేసుక్రీస్తు ఎవరు?" ఆయన సువార్త యొక్క ఆయన వెలుగు, ఈ కాలం యొక్క వాక్యముతో ప్రకాశించవలసియున్నది, అప్పటి వలె, ఇపుడు దేశమునకు యేసుక్రీస్తును బయలుపరచవలసియున్నది.

110 అతడు వెస్లీ ఉజ్జీవము వరకు, వెస్లీ ఉజ్జీవంతో అతడెంతగానో నింపబడ్డాడు.

111 మనము కూడా క్రీస్తుతో ఎంతగానో నింపబడవలెను, ఈ దినమునకు మనకై విభాగించబడిన ఆయన వాక్య శక్తితో మనమాయనను ప్రతిబింబింప చేయవలసియున్నది. సహోదరులారా, లోక కార్యకలాపాలతో నిలుపు చేయవద్దు, దగ్గర అవుతున్న ఈ బాధ్యతలతో మీరు దూరం కావద్దు. సువార్తతో నిలబడుడి. ప్రతి వాక్యమును కనిపెట్టుడి! ఒక తండ్రి చెప్పిన దానికై వెనుకకు వెళ్ళవద్దు. ఈ దినమునకు ఏమి జరుగునని యేసు చెప్పెనో, దానికై నేరుగా వెళదాము. అవునండి. సువార్తను ప్రత్యక్షపరచుచూ నుండు ఈ కాలమునకు వెలుగుగా మనమున్నాము. లూథర్ అతని వెలుగైయుండెను, వెస్లీ అతని వెలుగైయుండెను. పెంతెకొస్తు అతని వెలుగైయుండెను. అయితే, ఇపుడు మనము దారికి ముందున్నాము. మనము పిలువబడి, ఏర్పరచబడిన పెండ్లికుమార్తెలోకి

వచ్చాము. జ్ఞప్తించుకోండి, మీరు ఆలాగైతే, మీరు ఆ అధికారి వలెయున్నారు, అతడు దానిని అతనిలో ఉంచుకున్నాడు.

112 జ్ఞప్తించుకోండి, ఇది ఏడవ సంఘకాలమైయున్నది, లవొదికయ సంఘకాలమై యున్నది. ప్రకటన 3 ప్రకారముగా, క్రీస్తును వారు నిరాకరిస్తారు. బైబిల్‌లో ఉదహరించబడిన ప్రతి యొక్క సంఘకాలములలో, వాటన్నిటిలో లవొదికయ కాలము బహు హీనమైన కాలము. అది ఆయనను బయటకు త్రోసివేసినది, ఆయనను తృణీకరించినది, ఆయనను బయటయుంచినది.

113 రోమ్ నుండి యోరూషలేమునకు, రోమ్‌కు పోప్ వెళ్ళకముందు, గత రాత్రి చంద్రుడు నలుపు అవటము మీరు చూశారా? యెరూషలేము, పురాతన కాలపు సంఘము; చంద్రుడు సంఘమునకు పోలిక, సూర్యుడు కన్పించినపుడు, సూర్యుని కాంతిని అది ఎల్లప్పుడు ప్రతిబింబిస్తుంది, మరియు అది నలుపు అవుతుంది. అక్కడ నల్ల బల్లపైన, 3, 4, సంత్సరాల క్రితం అది నేను గీచాను, దేశమంతటా వందల, వేల గృహాలు, సంఘాలలో చూపించాను. అదేమైయుండెను? ఒక ఛాయ. ఇక్కడకు తిరిగి వచ్చుటకు, పోప్ మొట్టమొదట అది విడిచినాడు, పౌలు ఆ విధమైన పేరుతో ఆ స్థలము గుండా వెళ్ళాడు; నదిని ఆశీర్వదించవలసియుండెను, అది దాటవలసియుండెను. నదికి ఆశీర్వాదము ఏం అవసరమైనది?

114 ఈ రోజు మనము జీవిస్తున్న ఈ సంఘకాలం విషయమేమిటి? మీరు చూచుట లేదా? దేవుడు ఆకారాలలో బహిరంగంగా తెలియజేయుచున్నాడు, ఆయన వాక్యములో దానిని బహిరంగంగా తెలియజేయుచున్నాడు, పత్రికలో దానిని తెలియజేయుచున్నాడు, ప్రజల మధ్య దానిని బహిరంగంగా తెలియజేయుచున్నాడు. మీరు మీ కళ్ళను తెరచి, కాలాన్ని చూడలేరా? సత్యమును సాక్ష్యమిచ్చునవి అవే ఇవి. ఇది కాలము యొక్క వెలుగు.

115 ఈ గంభీరమైన సంఘ సార్వత్రిక సభ యొక్క గొప్ప కదలికను కనిపెట్టు, అక్కడున్న సభలోకి అది వెళ్ళుచున్నది, ప్రకటన 17లో, అది మృగము యొక్క ముద్రగా తయారవుట కొరకై, ఖచ్చితంగా చెప్పబడినట్లు అది చేయును. పెంతెకొస్తు వారైన మీరు అందుకై ఇంకా మీరు కూర్చునేయున్నారు? అందులోకి వెళ్ళుటకై బలవంతం చేయు కాలం వచ్చినది.

116 లేచి మీ దీపములు వెలిగించు కాలం ఇదే, యేసుక్రీస్తు సువార్తతో, ఆయన బలముతో ప్రకాశించు సమయం ఇదే.

117 ఇది ప్రజాదరణ కాదని నాకు తెలుసు, అనేకమంది నా పెంతెకొస్తు సహోదరులు పోప్ తో కూర్చొని “ఒక మంచి ఆత్మ సంబంధమైన భావన అది” అని అన్నారు. నాకైతే అది తప్పు. అది బైబిల్ గ్రంథమునకు వ్యతిరేకం. దేవుని యొక్క వాక్యమే సత్యమవును గాక. అవునండి. ఇదే సమయం. ఈ గంభీరమైన కదలికలు జరుగుచుండుట మనము చూచుచున్నాము...ఓ, భౌతిక కంటికి అది మంచిగా అగుపిస్తుంది. నిజం.

118 యాజకులకు ఆ దినమున, ఆ దినమంతా అతడు ఏమి తెలియజేయుచున్నాడో, కయప మంచిదిగా చూశాడు. అయితే, వాక్యము జీవింపజేయుటకు యేసు వెలుగైయున్నాడు, అయితే వారి సభలు, మొదలైనవి దానికి వారిని అంధులుగా చేసెను. ఆయన చెప్పాడు, “వారిని

ఆలాగేయుండనిమ్ము; గ్రుడ్డివాడు గ్రుడ్డివారిని నడిపించుచున్నారు, వారందరు గుంటలో పడతారు.”

119 సహోదరీ సహోదరులారా, ఆ సమయానికి మనం తిరిగి వచ్చాము. ఆ ఘడియకు మనము తిరిగి వచ్చాము. గమనించుడి. ఎందుకని? అదే కారణం.

120 గడచిన దినాలలో, మనం నివసించుచున్న ఈ గంభీరమైన వెలుగులు, అవి సరే (మంచిదే), వాటికి మనమేమి వ్యతిరేకము కాదు. అయితే ఈ లవొదికయ సంఘకాలము, జాగ్రత్త, జ్ఞాపకముంచుకోండి, ఇది క్రీస్తును తృణీకరించినది. అదే ఖచ్చితంగా ఇప్పుడున్నది.

121 ఈ గొప్ప సభ చుట్టూ తిరిగినది, ఈ ecumenical కదలిక ద్వారా ప్రొటెస్టెంట్ వారందరిని ఏకం చేయుటకు. మరి అదేమి చేయుచున్నది? సాక్షాత్తు వాక్యమునే అది నలుపు చేయుచున్నది, వాక్యము క్రీస్తు. వారెలా చేస్తారు? Christian Science, మరియు United Brethren; మిగతా గొప్ప సంస్థాకములోని అనేకులైన వారు, కొందరు కన్య జన్మను నమ్ముతారు, కొందరు నమ్మరు, కొందరు అదీ, ఇదీ నమ్ముతారు. అవిశ్వాసముతో నీవెలాగు ఏకీభవిస్తావు? “సమ్మతించకుండ ఇద్దరు ఏలాగు కూడి నడుస్తారు?” వారిలో నుండి బయటకు వచ్చి, వేరుగాయుండుడి, దేవుని యొక్క పరిశుద్ధ వాక్యమును తీసుకొని, దానితోనే నిలబడుడి.

122 యేసుక్రీస్తు ఆయన వాక్యమును బయలుపరుచుటకు బద్ధుడైయున్నాడు. ఈరోజు మనకు అవసరమైన విషయం, మలాకీ 4 ను పైకెత్తుట. ప్రభువైన యేసుక్రీస్తు నామమున మరొక ప్రవక్త పుట్టి, ఆయన ఏమి చేయునని వాగ్దానము చేయబడెనో ఖచ్చితంగా అది ఉత్పత్తి చేయును. తరువాత, మనుష్యుడు గ్రుడ్డిగా మరచిపోయి, చీకటిలోకి వెళ్ళిపోవును, వారు ఎల్లప్పుడు చేయునట్లుగానే చేయును.

123 ఇపుడు గమనించు, అదే కారణం చేతనే, అది ఈనాడు, దానిని వారు తిరస్కరించుచున్నారు, సంఘాలు వర్తమానమును తిరస్కరిస్తువి, వాక్యమును సిలువవేస్తువి, వాక్యమును బయటకు తీసివేస్తువి. నీవు దానికి సంబంధించియుండకపోతే, నీవు చివరకు——నీవు చివరకు నీ సంఘమును కూడా కలిగియుండలేవు. వారు దానిని మూసివేస్తారు. అందులోకి నీవు రావలసియున్నది. నీవది చేయకపోతే, నీది మూసి వేస్తారు. ఆ తరువాత ఏంటి? ఓ, ఏది నిజమో దానికై నిలబడు! జ్ఞప్తించుకో, అతి త్వరలో, మరలా ఇది సిలువ శ్రమగాయున్నది.

124 మోసపు వెలుగు, ప్రపంచంలో గొప్ప దోపిడికి కారణమౌతుంది, ఈ మధ్యనే ఇంగ్లాండులో. మహా గొప్ప దోపిడి నిర్వహణ, అబద్ధపు వెలుగు వలన నిర్వహించబడినది. మోసపు వెలుగు వలన రైలు బండిని నిలుపు చేయుట వలన మిలియన్ల డాలర్లు దోపిడి జరిగినది, Scotland Yards మనుష్యులను పట్టుకోలేకపోయారు. ఎంతో చాకచక్యముగా దానితో వారు వెళ్ళిపోయారు. ప్రకృతి రీతిగా, అది మహా పెద్ద దోపిడియని తెలియబడుచున్నది. అది ప్రపంచాన్ని దోపిడి చేసినది, దోపిడీలన్నిటిలో కూడా.

125 యేసుక్రీస్తు సంఘమునకు, జరిగిన మహా గొప్ప దోపిడి, మోసపు వెలుగు వలననే జరిగినది, మరియొక కాలంలోని వెలుగు తళుకు వలన జరిగినది,

ఈ కాలమునకు ముందుగా చెప్పబడిన వెలుగు తిరస్కరించుట. ఆమేన్. మోసపు వెలుగు. నిన్నటి తళుకు బెలుకు! నిన్నటి తళుకులో నడువవద్దు. ఈ దినమున కుమారుని వెచ్చదనములో నడువుము. “అద్భుతాలు జరుగు దినాలు గతించిపోయినవి,” అని చెప్పు సంఘశాఖల నీడకు నిన్ను నీవు లాక్కోవద్దు.

126 యేసు చెప్పియున్నాడు, “నమ్మిన వారి వలన ఈ సూచక క్రియలు జరుగును: నా నామమున వారు దయ్యములు వెళ్ళగొట్టుదురు, వారు క్రొత్త భాషలు మాట్లాడుదురు. ఈ సూచక క్రియలు వారిని వెంబడించును.”

127 వారంటారు, “అది అపొస్తలులకు సరిపోతుంది; మనకు కాదు అని అంటారు.” అది తళుకు.

128 యేసు చెప్పాడు, “నమ్మిన వారి వలన ఈ సూచక క్రియలు జరుగును (వెంబడించును), లోకమంతటా.” అవునండి.

129 ఇపుడు విషయమేంటి? తళుకు బెలుకులో నడుచుట, అది గొప్ప దోపిడికి కారణమైనది, సంఘములో నుండి క్రీస్తును అది తీసివేసినది. చూచారా, నిన్నటి దినపు చల్లని మూఢ భక్తి ద్వారా, ఈ దినమునకు వాగ్దానము చేయబడిన వాక్యములో, క్రీస్తు తనకుతాను ఏ విధముగా ప్రత్యక్షపరచుకొనును? అది విత్తనముకు వేడి కలుగజేయదు? లేదండి. సంఘము యొక్క ఘనమైన దోపిడి!

130 వెచ్చదనము? జ్ఞప్తించుకోండి, ఆ చల్లని మూఢ సిద్ధాంత వెలుగు, నేటి దినపు విత్తనాన్ని పరిపక్వత చెందనీయదు. అది విత్తనాన్ని తృణీకరిస్తుంది. అది భూమిపైన పొగమంచు, దట్టమైనది. వెలుగును మరలా త్రిప్పునటువంటి దేవునికి సమయమిది, ఆయన వాక్యమును జీవింపజేయు దేవుని తరుణమిది. నిశ్చయంగా, వెలుగు! ఆ చల్లని మూఢ సిద్ధాంతము గింజను పరిపక్వత చెందనివ్వదు. అది ఖచ్చితంగా కాదు.

జ్ఞప్తించుకోండి, నాగరికత సూర్యునితో ప్రయాణము చేసినది.

131 మీకు నేను ప్రారంభమందు చెప్పిన రీతిగా, ప్రకృతి నడచే మార్గమును, ఉపమానాలను నేను కనిపెట్టవలసియున్నది. అది చేయుటకు నాకు విద్యలేదు; అది నాకు అవసరం లేదు. లోకములోనున్న, విద్యలన్నిటి కంటె, నాకున్నదే నాకు చాలు. నాకు యేసుక్రీస్తు ఉన్నాడు. ఆయన వాక్యములో ఆయన జీవించుట నేను చూచియున్నాను, నేనెరగవలసినది అది మాత్రమే.

132 ఒక మనుష్యుడు దేవుని ఆత్మ వలన జీవించితే, లేఖనము ఈ దినానికి జవాబు అవునో కాదో, దానిని అతడు పరిశోధిస్తాడు. దినము యొక్క జవాబు క్రీస్తే. క్రీస్తే వాక్యమైయున్నాడు. వాక్యము జీవమునకు వచ్చినపుడు, ఈ దినమునకు వాగ్దానము చేయబడిన వెలుగును అది చూపించును. ఈ చీకటి లవొదికయ సంఘ కాలము, కొద్దిమంది మాత్రమే, “నేనెందరిని స్వీకరించెదనో, నేను గద్దించి బుద్ధి చెప్పుదును. మారుమనస్సు పొందుము,” యేసు చెప్పాడు, “వెనుకకు తిరుగుము.” వాక్యము వైపు తిరుగుము. ఆయన వాక్యమైయున్నాడు. ఆయన యొద్దకు రా. అవునండి.

133 వెలుగును గమనించుడి. అది తూర్పు నుండి వచ్చి పడమటకు (పశ్చిమ దిశకు) వెళ్ళుచున్నది. మనం పశ్చిమ తీరాన ఉన్నాము. అది 3 స్థితులు కలిగియున్నది. అది అవును కదా? అది 3 దశలు కల్గియున్నది, అది మూడు సార్లు

నీటిని దాటినది. పౌలు యొద్దనుండి, మధ్యస్తమైన మధ్యదరా సముద్రము దాటి జర్మనీలోకి వచ్చినది. లూథర్ తో జర్మనీని వెలిగించింది; ఇంగ్లీషు ముఖద్వారాలు దాటినది; తరువాత ఇంగ్లాండ్, పసిఫిక్ గుండా సంయుక్త రాష్ట్రములలోకి వచ్చినది. ఆమె లూథర్ వర్తమానం ద్వారా పని నిర్వర్తించి, అక్కడ నుండి, దాని యొక్క ఆఖరి భాగము, తిరిగి పశ్చిమ తీరము.

134 విత్తనము పరిపక్వత చెందు ప్రారంభం నుండి, అక్కడ లూథర్ యొద్ద నుండి, ఆ కాలమంతటి నుండి, సువార్త సంపూర్ణత రావలసియున్నది, పరిపక్వత చెందు దేవుని శక్తికి రావలసియున్నది. నీతీకరణము ద్వారా, శుద్ధీకరణ ద్వారా, పెంతెకొస్తు కాలము ద్వారా, కాలముల గుండా చూపించబడిన వెలుగు, యేసుక్రీస్తు యొక్క రాకడకై, పెండ్లి కుమార్తెను పరిపక్వత చెందించవలసియున్నది; తద్వారా, ఆయన సంఘములో క్రీస్తే ప్రత్యక్షపరచుకొనుట, ఒక వ్యక్తిగా, ఆయన మరియు ఆయన భార్య, ఆయన మరియు ఆయన పెండ్లికుమార్తె ప్రత్యక్షమైనట్లుగా. ఆమేన్. మనము జీవిస్తున్న కాలం ఇదే. ఈ దినపు వెలుగు ఇదే. అందులోనే నడువు! “రక్షించబడు, భూదిగంతముల వరకు.”

135 ఈ దినము యొక్క సంఘ తళుకు బెలుకు, ఎంతో మోసకరమైనది, యేసు చెప్పెను మత్తయి 24 లో. ఆయన చెప్పాడు, “సాధ్యమైతే ఏర్పరచుకున్న వారిని సహితము మోసము చేయును అది.” చూశారా, లూథర్ మెథడిస్టును మోసము చేయలేకపోయెను. ఒక మెథడిస్టు పెంతెకొస్తు వారిని మోసము చేయలేకపోయెను. అవునది నిజం. చూశారా, అయితే పెండ్లికుమార్తె సంగతి ఏంటి? అదే పెంతెకొస్తు వారిని కళ్ళు బయటకు పెట్టింప జేసినది. ఆ. చూశారా, నీవు తిరిగి నీ మూఢ భక్తి యొద్దకు తిరిగి వెళ్ళావు, నీ యొక్క ఆకారము యొద్దకు వెళ్ళిపోయావు, నిర్మాణాత్మకం చేశావు, నీవు ఏం చేయవలెనో చెప్పే ఆ పెద్ద గుంపు నీవు కల్గియున్నావు.

136 బైబిల్ ఈ విషయాలను వాగ్దానం చేసినది. దేవుని ఆత్మతో నింపబడిన స్త్రీ పురుషులు మాకు కావాలి.

137 దేవుని ఆత్మ నీలోయున్నదని నీవు చెప్పినట్లయితే, దేవుడు ఒక వాగ్దానాన్ని ఇక్కడ చేశాడు, “అలాగే మరొక కాలమునకు అది పరవాలేదు. దీనిని ఆ విధంగా మేము నమ్మము” అని పరిశుద్ధాత్మ ఎలా చెప్పగలదు? అది పరిశుద్ధాత్మ కాదు.

138 దేవునితో నింపబడిన ఒక మనుష్యుడు, ఆయన మరియు వాక్యము ఒక్కటే. నిజం, అది అదే. అది ఐక్యత యొక్క ఉత్పత్తి, నరునికి, దేవునికి ఒక ఐక్యత.

139 ఒక స్త్రీ, ఒక పురుషుడుని భర్తగా చేసుకొనబోతున్న ఆమె, విరోధముగా, ఆయనకు ఇష్టం లేని కార్యాలు ఆమె ఎలా చేయగలదు? కాలము యొక్క వెలుగు తిరస్కరించిన లోకంతో, సంఘశాఖలతో, నిర్మాణాత్మక సంఘాలతో మనము ఎలా మనమెలాగు దోబూచులాడతాము? సహోదరీ, సహోదరుడా అదెలా జరుగును? మీ ఒక్కొక్కరి యెడల దైవ భయముతోను, దైవిక ప్రేమ, భక్తులతో, ఈ విషయాలు మనమెలా అంగీకరిస్తాము? అది మనమెలాగు వింటాము. అది తిరిగి మన ఒడిలోనే పడవేయబడినది.

140 లూథరన్‌లను గద్దించవద్దు; ఎందుకంటే, వారు కథోలిక్ వారిని గద్దించారు. వెస్లీ వారిని గద్దించవద్దు;'ఎందుకనగా వారు లూథరన్ లను గద్దించారు. చూశారా, ఆ విధంగా, ఈ దినము జరుగుచున్న దీనిని గద్దించినపుడు దానిని త్రిప్పుతున్నావు; నీ సంఘములు ఈ గంభీరమైన మత సంబంధమైన కథోలిక్ లోకి వెళ్ళుచుండుట నీవు చూచినపుడు, మొదలైనవి, నిన్ను నడిపించుట, ప్రతి యొక్కరిని మృగము ముద్రలోకి నడిపించుట (నీవు చూచునపుడు), నీవది కలిగియున్నావు. అనేకులైన సహృదయములు నేరుగా అందులోకి వెళ్ళిపోతారు.

"వారు మంచివారు, పరిశుద్ధులు" అని నీవంటావు.

141 ఆలాగే, ఆ యాజకులు కూడా. నేను యేసుక్రీస్తు యొక్క పరిశుద్ధతను తీసుకుంటే, లేక ఆత్మ యొక్క ఫలము తీసుకొంటే అనేకులైన మీరు అందులోకి వెళ్ళిపోయారు-‥ఇప్పుడు, దానిని అవమానపరచుట లేదు. దాని యొక్క ప్రతి మాటను నేను నమ్ముతాను.

142 అనేకమంది అంటారు, "ఓ, నేను భాషలతో మాట్లాడాను," నేనది పొందుకున్నాను. లేదండి.

వారిలో అనేకులు చెప్తారు, "ఆత్మ యొక్క ఫలము, అది అదే." అదా?

143 యేసును మనం విచారణలో పెడదాం (దేవుడు, నన్ను క్షమించును గాక) కొన్ని నిముషాలు. మిమ్ములను ఇక్కడకు తీసుకొద్దాం, నేను యాజకుడిని అవుతాను. మీతో అంటాను, "ఈ యౌవ్వనుడు, నజరేయువాడను యేసు ఈ పట్టణములోకి వచ్చాడు. అతని మాటలు వినవద్దు. ఆత్మ ఫలమును మేము నమ్ముతున్నాము. ఇప్పుడు ఇటు చూడుడి, మీ యొక్క దయగల వృద్ధుడైన యాజకుడు అతడు, అతని తాత, అతని ముత్తాత, వారందరూ యాజకులే. అతడు తన యౌవ్వన జీవితమంతా త్యాగం చేసినవారు. అతడు ఇక్కడే సెమినరీలో ఉండినవాడు. అతడు కనిపెట్టాడు, అతడు నమ్మాడు, అతనికి బోధించినవన్ని అతడు చేశాడు. అ నుండి ఱ వరకు లేఖనము అతనికి తెలుసు. అతడు చివరకు దానిని వ్రాయగలడు కూడా. తానే లేఖనాలు వ్రాస్తాడు, శాస్త్రులు చేసినట్టు. ఇతడు ఇక్కడ గొప్ప మనుష్యుడు!" అతడు అదేనని మీకు తెలుసా.

144 "మీ అమ్మ నిన్ను ప్రసవిస్తున్నప్పుడు ఏం జరిగింది? నీ పడక ప్రక్కన నిలబడినదెవరు? ఆ దయగల యాజకుడు. అమ్మ నాన్న విడిపోతున్నపుడు, వారి చుట్టూ చేతులు చుట్టి, తిరిగి వారిని దేవుని యొద్దకు నడిపించినది ఎవరు? ఆ దయగల యాజకుడు." ఆఁ.

145 "పాపము కొరకు, ఒక అర్పణకై యెహోవా గొర్రెపిల్లను ఇవ్వమని కోరెను. వ్యాపారస్తులు, ఇక్కడ పట్టణాలలో నివాసముండు వారు, వారి వస్తువులను అమ్మిరి, వారేమి అమ్ముతారో వారి ఉత్పత్తులను ఉత్పత్తి చేసిరి. వారు గొర్రెలను మేపరు. యాజకులు ఏమి చేయుదురు? వారు గొర్రె పిల్లలను అమ్ముటకై, ఈ మనుష్యుడు లోపలకు వెళ్ళి, యెహోవాతో అతని ఆత్మను శుద్ధి చేసికొనుటకై, అక్కడ చిన్న బల్లను ఏర్పాటు చేయుదురు."

146 "నజరేయుడైన యేసు, ఇతడేమి చేశాడు? ఏ సంఘము నుండి అతడు వచ్చాడు? ఏ సంఘశాఖకు అతడు చెందినవాడు? ఏ సహవాస కార్డు అతడు పొందియున్నాడు? మనమాయనను బయటకు నెట్టివేద్దాం. ఆయనతో మనకేమి

పనిలేదు, ఎందుకనగా మనలో ఒక్కొక్కరిని అతడు గద్దిస్తున్నాడు. అతడేమి చేశాడు? అతడక్కడకు వెళ్ళిపోయి అది తీసుకొని, ఎక్కడైతే జనులు వారి ఆత్మలను రక్షించుకొనుటకు ప్రయత్నిస్తారో అక్కడకు, ఆ దేవాలయమునకు," మనమీనాడు పిలుచుచున్నట్లుగా, ఆత్మ సంబంధమైన మనస్సుగలవారు, "అక్కడకు వెళ్ళి, బల్లలను పడ ద్రోశాడు, నాణెములు పారవేశాడు; త్రాడు తీసికొని, వాటిని కలిపి, వారిని బయటకు పారద్రోలాడు; దైవ సంబంధమైన మీ పెద్దలైన యాజకులను 'దయ్యపు కుమారుడని' పిలిచాడు, ఆ దయగల యాజకుడు ఆ డబ్బు మీరు ఇబ్బందిలో ఉండినపుడు మీకు అప్పుగా ఇచ్చాడు."

147 "మీ ప్రక్కనే నిలబడి, మీరు చనిపోయినపుడు మిమ్ములను పాతిపెట్టునది ఎవరు? ఆ దయగల వృద్ధ యాజకుడు. ఆత్మ ఫలము అతడు కల్గియున్నాడు. అయితే ఈ నజరేయుడైన యేసు ఆత్మ ఫలము కలిగియున్నాడా?"

148 నీవు భాషలు మాట్లాడుట వలన తీర్పు తీర్చలేవు, ఆత్మ ఫలము వలన నీవు తీర్పు తీర్చలేవు. అయితే, అది వాక్యము యొక్క ప్రత్యక్షత, వెలుగు నొద్దకు తెచ్చును. అది వెలుగే చేయును.

ఆ వెలుగునందు నడుచు మనుష్యుడు! యేసుక్రీస్తు భాషలు మాట్లాడుట మీద ఆయన కనుగొనబడడు, ఆయనే అది చేసినప్పటికి. ఆయన ఆత్మ యొక్క ఫలము కాదు, ఆయనే అది చేసినప్పటికి. నీవు దానిని వివేచించలేవు. అయితే ఆయన అది నమ్ముతాడు, దానిని ప్రతిస్పందన చేస్తాడు. ఆయన ద్వారా ఆ దినమునకు వాగ్దానము చేసిన ప్రతి వాక్యములోను దేవుడు జీవిస్తాడు. అదే కాలము యొక్క వెలుగు. అదే రుజువు.

149 పరిశుద్ధాత్మ వారి మీద పడినదని ఒక మనుష్యుడు చెప్పి, ఆలాగుండు దేవుని వాక్యమును తృణీకరించితే, అందులో ఏదో పొరపాటున్నది. సెమినరీలు మొదలైనవి, ఈ మెదడు కడుగు వేదాంతం ఈనాటి చెత్తంతా మనుష్యులకు వారు బోధ చేస్తే, మన సెమినరీలలో ఏదో పొరపాటున్నది. ఆ ప్రజలు, ఆలాటి దానినే, దేవుని వాక్యమునకు వ్యతిరేకమైన దానినే వారు చేశారు, ఐక్యమత సంబంధమైన కబేళ (వధ స్థలము) యొద్దకు నడిపించిరి, ఎందుకు, ఖచ్చితంగా, అది అబద్ధం.

150 ప్రభువు నామములో నేను మాట్లాడుచున్నాను! అది సత్యము కాదేమో మీరు కనిపెట్టి చూచుడి, వెలుగు, కాలము యొక్క వెలుగు!

151 ఆ చల్లని మూఢ సిద్ధాంతాలు కోతను తీసుకొనిరావు. గొర్రెపిల్ల రక్తములో కడుగబడిన ఒక సంఘము మనకు యుండవలసియున్నది, వాక్యముతో ఒకటై, సంఘమై యుండును.

152 ఈ దినపు సంఘము తలుకులు, యేసు చెప్పాడు, ఎంతో మోసము చేయునది, "సాధ్యమైతే ఏర్పరచుకొనిన వారిని సహితము మోసము చేయును." కేవలం ఏర్పరచుకున్న వారినే! "అయితే నోవహు దినములలోయున్న రీతిగా, ఎనిమిది ఆత్మలు రక్షించబడినవి, మనుష్యకుమారుని రాకడయందును ఆలాగుండును." ఆ సమయమందు చాలా, చాలా కొద్దిమంది రక్షించబడుదురు.

153 అదేమి చేయును? అది నేరుగా వధశాల యొద్దకు నడిపించును. మనం జీవించుచున్న ఈ ప్రస్తుత చీకటిలో మనము దానిని కనుగొనుచున్నాము. నేను ముగించుచున్నాను, ఇది చెప్పి. ఇపుడు మనం జీవిస్తున్న ఈ చీకటి దినములు,

వెలుగు ఆకాశముల వైపునకు మరలగా ఇక్కడ అది తిరిగియున్నది. మనకు చూపించుటకు మనముందేయున్నది; ఏమి జరిగినది 7 ముద్రలలో బైబిల్ వలన చూపించబడినది. ఇక్కడ, దేవుడు ఆకాశమందు బయలుపరచాడు, నేరుగా వచ్చి భూమి పైన తెలియజేశాడు. సంఘములు అందులోకే నడుచుచున్నవి.

154 వాక్యమును గైకొను ఆ చిన్న పెండ్లి కుమార్తెను, అలాగైతే ఎవరు రక్షించుదురు? ఆమెకు ఆమే చల్లదనములోనికి మరలినపుడు, ఆమెకు ఏమి జరుగును? ఆమె చల్లబడదు, ఈ దినపు రుజువు చేయబడిన వాక్యము. ఓ, అవును.

155 అది గజిబిజి (puzzling) అది ప్రజలకు అలాగేనని నాకు తెలుసు, సంఘమును చూచితే, "సరే, అది అదే విషయం." ఆ విధముగా యుండునని యేసు చెప్పియున్నాడు. అది ఉంటుంది, ఎంతవరకనగా, "సాధ్యమైతే ఏర్పరచుకున్న వారిని సహితము అది మోసము చేయును." ఓ, అవును. అవునండి.

156 కొంచెం కాలం క్రితమే, Florida లోని ఒకతను నాకు జ్ఞాపకం వస్తున్నాడు. అతడు మాట్లాడుతూ, చెప్పాడు, Florida కు వెళ్ళుటకు తనకు Chevrolet కారున్నది అన్నాడు, దానిని అతడు garage (బండ్లు బాగు చేయు స్థలము) నకు తీసుకెళ్ళాడు. ఈ యంత్ర పరిశోధకుడు అక్కడకు నేరుగా వేళ్ళాడు, అన్ని సక్రమంగా పెట్టాడు. అయితే దానిని ఆరంభించలేకపోయాడు. అతడు పెట్టవలసినదంతా పెట్టాడు. పలు విధాలైన వీటన్నిటిని, అతడు పునః ప్రవేశ పెట్టాడు, అయితే ఏదో యొకటి అది పనిచేయలేదు. అది కదిలించలేకపోయాడు. అతడు ఆలాగే ప్రయత్నం చేస్తూ ప్రయత్నిస్తున్నాడు. ఈ చిన్న మెకానిక్ (యంత్ర శోధకుడు) అలసి, భీతి చెందిపోయి, భవనం చుట్టూ తిరిగాడు, దీనిని తీసుకొనుటకు (picking up).

157 ఈ మనిషి నిలబడి అడిగాడు, "అయ్యా నా కారు కొరకు నేనెదురు చూస్తున్నాను. నాకు ఆలస్యమైపోయినది. నీవది చేయలేవా?" అని అడిగాడు.

158 అతడన్నాడు, "నేను చేయగలిగినదంతా నేను చేస్తున్నాను," నిజంగా భయంతో వణికిపోతున్నాడు. అతడలాగే నడుచుచున్నాడు.

159 మంచిగా వస్త్రములు ధరించియున్న ఒక పెద్ద మనిషి నడుస్తూ వచ్చి కొద్ది క్షణాలు అతని వైపు చూచి మెకానిక్ తో ఇలా చెప్పాడు, కొద్ది సేపు తలవంచి చూచి, తన తలను ఈలాగుయుంచి, "ఇదెందుకు నీవు ముట్టలేదు? (ముట్టకూడదు?) నీకు విద్యుత్తు రావటం లేదు," అని అన్నాడు.

160 "దాన్ని గూర్చి నేను అనుకొనలేదు" అని అతడన్నాడు. కాబట్టి అక్కడున్న దానినే అతడు (మరొక దానికి) అతడు త్రిప్పాడు. అతడు విద్యుత్తు పొందుకున్నాడు కారు బయలుదేరుటకు సిద్ధమైనది, ప్రారంభమైనది.

161 అతడు ప్రక్కకు తిరిగి, అన్నాడు, "ఎవరు నీవు?" అని. అతడెవరో తెలుసా? General motor (సాధారణ యంత్రం) యొక్క ప్రాముఖ్య ఇంజనీరు అతడు. అతడే దానిని చేసినది. దానిని రూపకల్పన చేసినది అతడే.

162 మన యొక్క ఉజ్జీవముల సంగతి ఏంటి, మనం ఆశ్చర్యపడుచున్న, ఈ ఘడియలో విషయమేంటి? మనకు వస్తువులున్నవి, ప్రతీదియున్నది, మనకు యాంత్రిక పనివారున్నారు, అయితే యంత్ర శాస్త్రము బలము ఎక్కడ? అదీ మనకు

అవసరమైయున్నది. రంగం మీద యేసుక్రీస్తును కదలించుటకు అది మనకు కావలసియున్నది. విషయమేంటి? నేను మీకు చెప్తాను, ఇక్కడే ఒకరున్నారు, హల్లెలూయా, పరిశుద్ధాత్మగా పిలువబడుచున్నాడు, యంత్ర శాస్త్రములను ముట్టగలవాడు. ఆయనే యంత్రపు పనివారి యొక్క యంత్రశాస్త్ర బలము.

163 మనం పెంతెకొస్తులుగా, దేశమంతటిలో ఘనమైన సంఘముగా నిలబడియున్నాము, వేలకు వేలు ప్రతి సంవత్సరం కలియుచున్నారు, అయితే ఆ పరిశుద్ధాత్మ ఎక్కడ? భాషలతో మాట్లాడుట మనం అంగీకరించాము, అది ఏలాగు కార్యనిర్వహణయైనదో మనము చూశాము. కేకలు పెట్టుట ద్వారా, మెథడిస్టు వారు అది అంగీకరించారు. విశ్వాసము, మొదలైన వాటి ద్వారా లూథర్ అది అంగీకరించెను. అది అది కాదు.

164 అది వాక్యము! అది త్రిప్పునటువంటి వాక్యము, యాంత్రిక పని వారిని త్రిప్పునటువంటి వెలుగు. వారు యంత్రశాస్త్ర బలము అవుతారు. వారు యంత్రశాస్త్ర బలము, యంత్రశాస్త్ర బలమును, యంత్ర పనివారి యొద్దకు వచ్చినపుడు, అది వస్తువు దొరలుటను ప్రారంభిస్తుంది. అవునది నిజం. వాక్యమును తీసుకో, దానిమీద ఏ చిన్నదైనా తప్పిపోతే, అది కదలదు (అది ఆరంభం కాదు). వాక్యము ద్వారా యంత్రశాస్త్ర బలము పరిశుద్ధాత్మ ప్రవహించి, ఈ దినానికి వాగ్దానం చేయబడిన వాక్యమును రుజువు చేయుటకు ప్రతీ వాదమును, ప్రతీ మూఢ నమ్మకమును, ప్రతీ నమ్మకమును ప్రక్కన పెట్టు; ఆ తరువాత దేవుని యొక్క ఘనమైన సంఘం తన కాళ్ళపై పైకెగురుతుంది, పొగ చేత నెట్టబడే జెట్ విమానం వలె, ఆమె యజమానుని కలయుటకై ఆకాశాల్లోకి ఎత్తబడుతుంది. అది ఖచ్చితంగా నిజం. ఆలాగు మనం చేయు వరకు, అది పనిచేయదు. అదీ దాని విషయం. అవునండి. ఎవరు అది చేస్తారు? మనము ఆలోచన చేస్తున్నది ఈ దినమున ఎవరు కాపాడుతారు? జ్ఞాపకముంచుకో, సహోదరుడా జ్ఞాపకముంచుకో.

165 నాకు మరియొక చిన్న కథ జ్ఞాపకమొస్తున్నది. కథల వెనుకకు వెళ్ళుటకాదు, కానీ మేము న్యూ మెక్సికోలోని Carlsbad లో కూటము, అక్కడ పెడుతున్నపుడు నా యొక్క స్నేహితుడు, అక్కడ Carlsbad లో నిలబడియున్నాడు. అక్కడ అనేకమంది ఈ గుహలోకి వెళ్ళారు.

166 ఓ! ఆలాటి దానిని నేనెన్నడు ఇష్టపడలేదు, అక్కడొక లోతు గుంట యున్నది, సుమారు భూమిలో ఒక మైలు ఉంటుంది. నేను నేనిక్కడ తృప్తి చెందాను. కనుక, వారు లోపలకు వెళ్ళిపోయారు. నేను పైకి ఎక్కాలని కోరుకుంటున్నాను, క్రిందకు కాదు. కాబట్టి నేను...

167 ఇతనిని తీసుకొని వారు లోపలకు వెళ్ళిపోయారు. అతడొక పురుషుడైన స్నేహితుడు, వారితో కలసి, అతని చిన్న బాలిక, చిన్న బాలుడు వెళ్ళారు. లోపలనున్న పెద్ద అడుగు మట్టము లోపలకు వెళ్ళారు, భూమి లోపల వందల వందలు వందల లోతున భూమి అడుగు ఉన్నది, అక్కడకు వెళ్ళారు. చువ్వ ప్రక్కనున్న మనిషి, తటాలున చువ్వను లేక జరికను త్రిప్పాడు, [బ్రెన్హాం సహోదరుడు తన వ్రేలును ఒక రకమైన శబ్దం చేస్తూ కదిపారు——సంపా.] స్విచ్‌ను ఆపివేశాడు. ఎంతో చీకటి, అంధకారమైనది, చివరకు నీ యెదురుగా

కదులుచున్న నీ చేయిని నీవు చూడలేనంతగా. ఆ చిన్న బాలిక, ఆ చిన్న విషయానికి, ఎంతో భయపడిపోయినది. పెద్దగా గొంతెత్తి అరవడం మొదలుపెట్టినది, "ఓ, ఇది చీకటి! ఇది చీకటి! ఇది చీకటి," వెర్రి ఏడ్పుతో అరుపులు అరుస్తుంది.

168 ఆమె చిన్న తమ్ముడు నిలబడియుండుట జరిగినది. చీకటిలో అతడు పెద్దగా అరచాడు. అతడన్నాడు, "భయపడవద్దు చిన్న అక్కా, వెలుగును త్రిప్పగల ఒక మనుష్యుడున్నాడు అన్నాడు."

169 హల్లెలూయ! చిన్న సంఘము ఏమి చేయబోతున్నది? భయపడవద్దు. ఈ దినమున వెలుగును త్రిప్పగల ఒక మనుష్యుడు ఇక్కడున్నాడు. అది ప్రభువైన యేసుక్రీస్తు. ఓ, అః. ప్రభువైన యేసుక్రీస్తు!

170 జ్ఞాపకముంచుకో, యేసు యొక్క జన్మ దినములలో ధనవంతులు, వారు యెరూషలేముకు ఆయనను గూర్చి అడుగుచూ అక్కడకు చేరుకున్నపుడు యెరూషలేము యొక్క ఆడంబరము చేత గ్రుడ్డివారు కాలేదు. బయటకు వెళ్ళలేదు. వారి మత వేదాంతము అది తెలుపలేదు. అయితే వారు ప్రక్కకు తిరిగినపుడు, నిత్యజీవము యొక్క వెలుగుకై, వారు దానిని వెంబడించిరి.

171 Businessmen వారైన మీరు (వ్యాపారస్తులైన మీరు) ఈ సంస్థాపకముల యొక్క తళుకును ఈనాడు గమనించకండి, అయితే వాక్యమునే పట్టుకోండి. అది వెలుగునొద్దకు నడిపించును. చిన్న సహోదరి, భయపడవద్దు, వెలుగుల యొద్దకు త్రిప్పగలిగిన ఒక మనుష్యుడు ఇక్కడయున్నాడు. అప్పుడు ఆయన వాక్యమును ఏలాగు జీవింపజేసెనో ఆలాగు చేయగల ఒకరు ఇక్కడవున్నాడు, ఆయన క్రీస్తు, ఆయన నిన్న, నేడు, యుగయుగములకు ఒక్కటే రీతిగాయున్నాడని ఆయన రుజువు చేసుకొనును. మీరది నమ్ముతున్నారా? [సభ "ఆమేన్" అని చెప్పినది.—సంపా.]

మనం నిలబడదాం.

172 తరువాత కూటమునకు వెళ్ళు సమయమునకు ముందు నాకు 15 నిముషాలున్నవి. మీ చేతులు పైకెత్తి, "దేవా, ఈ ఉదయం నా వైపు వెలుగును త్రిప్పుము అని చెప్పుటకు ఇష్టపడతారా? నేను వాక్యమును నమ్ముతున్నాను. నేను యంత్ర పనివారిని నమ్ముతున్నాను. ప్రభువా, నాలో యంత్రశాస్త్ర బలమును పెట్టుము, ప్రభువా?" "ప్రభువా, నాపైన వెలుగులను త్రిప్పుము!" అని చేతులెత్తి ఆయనకు కేకలు వేయగలరా? వెలుగులు త్రిప్పగల ఒక మనుష్యుడు ఇక్కడున్నాడు. కమ్యూనిజంలో, మనము చనిపోయాము, అన్ని రకముల సంస్థాపకముల చీడ పురుగులు తినివేసినవి, అయితే వెలుగు వైపునకు త్రిప్పగల ఒక మనుష్యుడున్నాడు. ఆ మనుష్యుడు పరిశుద్ధాత్మ. ఆయనే, యేసుక్రీస్తు ఆత్మయందు ప్రత్యక్షమయ్యాడు.

173 ప్రభువైన యేసు, ఈ ఒక్కొక్క హస్తాలు ముట్టుము; అవి మాత్రమే కాదు, గుండె యొద్దకు ముంజేతిని దింపుము, మరియు సువార్త వెలుగు త్రిప్పుము. యేసు నామములో!

**వెలుగు వైపునకు త్రిప్పుట** TEL64-0125

(Turn On The Light)

ఈ వర్తమానమును 1964వ సంవత్సరము జనవరి 25 వ తారీఖున, అమెరికా దేశములోని ఆరిజోనా రాష్ట్రములోని ఫీనిక్స్ లో గల రమడాయిన్ లో Full Gospel Business Men’s Fellowship International breakfast నందు సహోదరుడు విలియం మారియన్ బ్రెన్‌హాం గారు ప్రసంగించియుండిరి. మేగ్నిటిక్ టేప్ రికార్డింగ్ నుండి నోట చెప్పిన వర్తమానమును ముద్రించబడిన పుటల పైకి సక్రమముగా బదిలీ చేయుటకై ప్రతియొక్క ప్రయత్నము చేయబడినది. ఈ వర్తమానమును ఉన్నది ఉన్నట్లుగా ముద్రించబడి Voice of God Recordings వారిచే ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.

TELUGU

©2020 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

## కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org